1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ

SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health

Best for Readers

సంపుటి : 2 సంచిక : 341 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 10 డిసెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 341 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 10 December 2025 PAGES : 8 PRICE : 3/-


# ఆయనకు రాజకీయంగా ఒక్క శత్రువు కూడా లేరు

- డిసెంబర్ 11 నుంచి 25 వరకు 'అటల్ సందేశ్ యాత్ర'
- యాత్రలో పాల్గొనాలని కూటమి ప్రజాప్రతినిధులకు సీఎం చంద్రబాబు పిలుపు
- వాజ్‌పేయిని రాజకీయ భీష్ముడిగా అభివర్ణించిన వైనం
- పోఖ్రాన్ అణుపరీక్షలు, స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు వాజ్‌పేయి ఘనతలేనని కితాబు
- రాష్ట్ర అభివృద్ధికి వాజ్‌పేయి ఎంతగానో సహకరించారని గుర్తుచేసుకున్న చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 10)

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్రంలో నిర్వహించనున్న 'అటల్ సందేశ్-మోదీ సుపరిపాలన' యాత్రను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీయే కూటమి నేతలకు పిలుపునిచ్చారు. డిసెంబర్ 11 నుంచి 25వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న ఈ యాత్రలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులు చురుగ్గా పాల్గొనాలని ఆయన కోరారు. మంగళవారం ఆయన ఎన్డీయే ప్రజాప్రతినిధులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, యాత్రకు సంబంధించిన -మిగతా 2లో

## అమెరికాలో కొనసాగుతున్న మంత్రి లోకేశ్ పర్యటన.. ప్రముఖ కంపెనీల సీఈవోలతో భేటీ




(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 10)

అమెరికాలో మంత్రి నారా లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా వివిధ సంస్థల ప్రతినిధులతో ఆయన వరుస భేటీలు నిర్వహించారు. ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో సమావేశమయ్యారు. అమరావతిలో డిజైన్ %ఇ% ఇన్నోవేషన్ అకాడమీ ఏర్పాటు చేయాలని కోరారు. ఆటో డెస్క్ చీఫ్ టెక్నాలజిస్ట్ దేవ్ పటేల్‌తోనూ భేటీ అయ్యారు. ఏపీలో యూఎస్ పెట్టుబడులకు సహకారం అందించాలన్నారు.

శాన్ ఫ్రాన్సిస్కో కాన్సులేట్ జనరల్ శ్రీకర్ రెడ్డితో సమావేశమై.. ఏపీలో డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. జడ్ స్కాలర్ సీఈవో జే చౌదరితోనూ మంత్రి సమావేశమయ్యారు. ఏపీలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సేల్స్ ఫోర్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రమేష్‌తో సమావేశమై.. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ రీసెర్చ్ వింగ్ ఏర్పాటుచేయాలని కోరారు. రిగెట్టి కంప్యూటింగ్ సీటీవో డేవిడ్ రివాస్‌తో భేటీ అయ్యారు. ఏపీలో ఎలక్ట్రోలైజర్ తయారీ కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అవినీతికి చెక్.. 'జీరో ఎర్రర్ రెవెన్యూ సిస్టమ్' ఏర్పాటే లక్ష్యం: మంత్రి అనగాని

పాస్‌పోర్ట్ కార్యాలయాల మాదిరిగా రిజిస్ట్రేషన్ ఆఫీసుల ఏర్పాటు

భూ సమస్యల పరిష్కారం బాధ్యతలు ఇకపై జాయింట్ కలెక్టర్లకు అప్పగింత

స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు రూ.10,169 కోట్ల ఆదాయ లక్ష్యం

గత ప్రభుత్వ తప్పిదాల వల్లే రెవెన్యూ సమస్యలని మంత్రి అనగాని విమర్శ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 10)

రాష్ట్రంలో అవినీతికి ఆస్కారం లేని, పారదర్శకమైన పాలన అందించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాస్‌పోర్ట్ కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలను తీర్చిదిద్ది, 'జీరో ఎర్రర్ రెవెన్యూ సిస్టమ్' ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు -మిగతా 2లో

## జనవరి నుంచి పీడీఎస్ ద్వారా.. రాగులు, గోధుమ పిండి పంపిణీ

అన్ని బియ్యం బస్తాలపై క్యూఆర్ కోడ్

మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీతో భేటీ అయిన నాదెండ్ల మనోహర్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 10)

ఈనాడు, దిల్లీ: రాష్ట్రంలోని అన్ని చౌకధరల దుకాణాల ద్వారా బియ్యం కార్డుదారులకు ఇప్పుడిస్తున్న బియ్యం, పంచదారతో పాటు జనవరి 1 నుంచి రాగులు, గోధుమ పిండి కూడా అందించనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఈ రెండు సరకులను నవంబరు నుంచే కొన్ని జిల్లాల్లో ప్రయోగాత్మకంగా ఇస్తున్నామని, జనవరి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అందించేందుకు కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషీ అంగీకరించారని చెప్పారు. సోమవారం దిల్లీలో కేంద్రమంత్రి జోషీతో మనోహర్ సమావేశమయ్యారు. అనంతరం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్‌తో కలిసి ఏపీభవన్‌లో విలేకర్లతో మాట్లాడారు. 'జనవరి నుంచి పీడీఎస్ బియ్యం బస్తాలను క్యూఆర్ కోడ్ ట్యాగ్ ఆధారంగా అందజేస్తాం. తద్వారా బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడుతుంది. స్కూళ్లు, హాస్టళ్లలో మధ్యాహ్న భోజనం కోసం సరఫరా చేసే -మిగతా 2లో

## నెహ్రూ అసలైన విశ్వాస పాత్రుడైతే... సిసలైన విశ్వాస ఘాతకుడు మోదీనే: షర్మిల

నెహ్రూపై మోదీ వ్యాఖ్యలను ఖండించిన షర్మిల

మోదీ ఓ అభినవ బ్రిటీషర్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు

స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పూర్వీకుల పాత్రేమిటని ప్రశ్న

దెయ్యాలు వేదాలు వల్లించినట్లు మోదీ మాటలున్నాయని ఎద్దేవా



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 10)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై మోదీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని, ఇది స్వాతంత్ర్య ఉద్యమాన్ని, సమరయోధులను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెహ్రూ ఈ దేశానికి అసలైన విశ్వాసపాత్రుడైతే, మోదీ సిసలైన విశ్వాస ఘాతకుడని ఘాటుగా విమర్శించారు.స్వాతంత్ర్యం కోసం 12 ఏళు జైలు జీవితం గడిపిన నెహ్రూను, అదే స్వాతంత్ర్య ఫలాలతో 12 ఏళ్లుగా అధికారంలో ఉంటూ రాజభోగాలు అనుభవిస్తున్న మోదీ విమర్శించడం సిగ్గుచేటని షర్మిల అన్నారు. ప్రధాని హోదాలో పార్లమెంట్ సాక్షిగా మోదీ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని, ఆయన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు.ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ -మిగతా 2లో

## నిబంధనలు ప్రజలను వేధించడానికి కాదు: ఇండిగో సంక్షోభంపై మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 10)

ఇండిగో సంక్షోభంపై ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. వ్యవస్థలను మెరుగుపర్చేందుకే నిబంధనలని.. ప్రజలను వేధించడానికి కాదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎన్డీయే పక్ష సమావేశంలో ఆయన మాట్లాడారని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు "ప్రభుత్వం వల్ల ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూసుకోవాలి. నియమనిబంధనలు మంచివే. అయితే వ్యవస్థను మెరుగుపర్చేందుకు వాటిని రూపొందించాలి. అవి ప్రజలను వేధించకూడదు" అని ప్రధాని మాటలను కేంద్ర మంత్రి గుర్తుచేసుకున్నారు. "సామాన్య పౌరుల్ని ఇబ్బందిపెట్టే చట్టం, నిబంధన ఉండకూడదని ప్రధాని మోదీ స్పష్టంగా చెప్పారు. చట్టాలు ప్రజలపై భారంగా పరిణమించకూడదు" అని వెల్లడించారు. వారం రోజులకు పైగా దేశీయ విమానయాన సంస్థ ఇండిగో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దాంతో రోజుకు వందల సంఖ్యలో సర్వీసులు రద్దు, ఆలస్యమ వుతున్నాయి. దాంతో ప్రయాణికులు విమానాశ్రయాల్లోనే పడిగాపులు కాస్తూ ఇబ్బందిపడుతోన్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ.. ఇప్పటికీ అంతరాయాలు కొనసాగు తున్నాయి. ఈ పరిణామాలను కేంద్రం ఇప్పటికే సీరియస్‌గా తీసుకుంది. దీనిపై విచారణ కమిటీని వేసింది. -మిగతా 2లో

## పీఆర్, ఆర్డీ ఉద్యోగులతో నేడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ భేటీ

మంగళగిరిలో 'మాటామంతీ' కార్యక్రమం ఏర్పాటు

అవినీతి రహిత పాలనపై ఉద్యోగులకు దిశానిర్దేశం

గ్రామీణ సేవల మెరుగుకు సలహాలు స్వీకరించనున్న పవన్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 10)

ఏపీ ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఉద్యోగులతో నేరుగా చర్చించేందుకు సిద్ధమయ్యారు. రేపు (బుధవారం) మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో పంచాయతీరాజ్ (పీఆర్), గ్రామీణాభివృద్ధి (ఆర్డీ) శాఖల ఉద్యోగులతో 'మాటామంతీ' కార్యక్రమం నిర్వహించనున్నారు. గ్రామ స్థాయిలో అవినీతికి తావులేని, పారదర్శకమైన పాలన అందించేందుకు ఉద్యోగులంతా సహకరించాలని ఈ సమావేశంలో ఆయన కోరనున్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీరాజ్ శాఖలో సుమారు 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, గ్రామీణాభివృద్ధి శాఖలోని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సైతం పదోన్నతులు, వేతనాల పెంపుతో పాటు ఇతర సంక్షేమ ప్రయోజనాలు అందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. నూతన సంవత్సర కానుకగా సంక్రాంతి నాటికి ఈ ప్రయోజనాలను వారికి అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సానుకూల పరిణామాల -మిగతా 2లో

## దోచుకున్న లక్ష కోట్లు రిటర్న్ ఇవ్వండి... జగన్‌కు టీడీపీ నేత సవాల్



తిరుమలను జగన్ ప్రభుత్వం అవినీతి కేంద్రంగా మార్చేసిందన్న సప్తగిరి ప్రసాద్

పరకామణి చోరీ కేసులో సీఎంఓ జోక్యంతో సెటిల్‌మెంట్

రూ. 240 కోట్ల దోపిడీలో పెద్ద నేతల పాత్ర ఉందని ఆరోపణలు

అవినీతిపై చర్చకు రావాలని జగన్‌కు బహిరంగ సవాల్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 10)

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల పుణ్యక్షేత్రాన్ని వైఎస్ జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో అవినీతి కేంద్రంగా మార్చేసిందని తెలుగుదేశం పార్టీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. తిరుమల పరకామణిలో జరిగిన డాలర్ల చోరీ వెనుక అసలు సూత్రధారులు వేరే ఉన్నారని, ఈ కేసులో నాటి ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) జోక్యం చేసుకుని సెటిల్‌మెంట్ చేసిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆరోపించారు. మంగళవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.పరకామణిలో డాలర్లు దొంగతనం చేస్తూ పట్టుబడిన రవికుమార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా, సీఎంఓ జోక్యంతో రాజీ కుదిర్చారని సప్తగిరి ఆరోపించారు. సుమారు రూ. 240 కోట్ల విలువైన సొమ్మును కాజేసిన ఈ కేసులో కేవలం రూ. 14 కోట్లను గిఫ్ట్ రూపంలో రాయించుకుని కేసును నీరుగార్చారని విమర్శించారు. మిగిలిన వందల కోట్ల రూపాయలను -మిగతా 2లో

## నిషేధిత భూముల జాబితా నుంచి భూమి తొలగింపునకు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 9)**

నిషేధిత భూముల జాబితా నుంచి భూమిని తొలగించాలంటే గ్రామ, వార్డు సచివాలయంలో రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సదరు భూముల సమస్యలకు రెవెన్యూ కార్యాలయంలో ఎవరిని సంప్రదించాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా నిషేధిత భూముల జాబితా నుండి తొలగించడానికి, వెబ్ ల్యాండ్‌లో తప్పులు, పొరపాట్లు సవరించడానికి, ఐజిఆర్ఎస్ పోర్టల్‌లో పేర్లు తొలగించడానికి, రెవెన్యూ రికార్డుల్లో భూమి స్వభావాన్ని మార్పు చేయడానికి, భూమి సబ్ డివిజన్ చేయాల్సి ఉంటే నేరుగా సచివాలయానికి వెళ్లి ప్రభుత్వం నిర్ణయించిన నామమాత్రము రుసుము రూ.50 నుంచి రూ.150లు చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఎఫ్ లైన్ పిటీషన్(భూమి కొలతలు)కు భూమి కొనుగోలు, పేరు మార్పునకు నేరుగా సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇదే పద్ధతిలో సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే నేరుగా కలెక్టర్ దగ్గరకు అవి వస్తాయన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. రెవిన్యూ కార్యాలయాలకు వెళ్లడం, ఇతరులను ఆశ్రయించడం మంచి పద్ధతి కాదని సూచించారు. కేవలం ఆన్ లైన్ దరఖాస్తు, నామమాత్రము రుసుము ద్వారానే భూమి సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఆయన తెలిపారు.

## ఎన్ని వత్తిళ్లు ఎదురైనా.... ఆందోళన ఆగదు





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 9)**

మేయర్ పొట్లూరి స్రవంతి పై అవిశ్వాస తీర్మానం కరెక్ట్ కాదని, అలగాయపాలెం గ్రామం ఎస్టీ కాలనీ స్కూల్ భవనం వద్ద గ్రామస్తులు మద్దతు పలికారు. నగరపాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి పై అవిశ్వాస తీర్మానం దారుణమని గిరిజన సంఘాల నేతలు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మేయర్ పై అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా మంగళవారామ్ ఆలగాయపాలెం కారేడు పంచాయతీ గిరిజన నేతలు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గిరిజనులకు అండగా ఉంటామని చెప్పిన చంద్రబాబు ప్రభుత్వం.. ఒక గిరిజన మహిళకు అన్యాయం జరుగుతుంటే, పట్టించుకోకపోవడం శోచనీయం అన్నారు. మేయర్ పై పెద్ద ఎత్తున కుట్రలో కుతంత్రాలు పొన్నడం ఎంతవరకు సబబు అని గిరిజన నేతలు ప్రశ్నించారు. వాస్తవానికి మేయర్ చేసిన తప్పేంటి అని నేతలు సూటిగా ప్రభుత్వాన్ని నిలదీశారు. కొందరు స్వార్థపరులు తమ స్వార్థ రాజకీయాల కోసం గిరిజనులను రాజకీయంగా అణచివేస్తున్నారని వారంతా ఆవేదన వ్యక్తం చేశారు.

## సిఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం



**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, డిసెంబర్ 7)**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్కాపురం జిల్లాను ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం మండలంలోని మునగపాడు పంచాయతీ, భసాపురం గ్రామంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భ ంగా మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్ మాట్లాడుతూ మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి 63 రోజుల పాటు వివిధ పోరాటాలు చేసినా వైసీపీ నేతలు జిల్లాను ఏర్పాటు చేయడం ఘోరంగా వైఫల్యం చెందారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం జిల్లాను ప్రకటించి కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు మూరబోయిన బాబురావు యాదవ్ ఆధ్వర్యంలో సిఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కుందురు కాశిరెడ్డి, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, భాషాపతి నాయుడు, భీమా రెడ్డి, కనకం నరసింహారావు, ముప్వ కాటంరాజు, శ్రీకాంత్‌రెడ్డి, అంజిరెడ్డి, గురవయ్య, అంకాల రోశయ్య, శ్రీనివాస్, పెద్దన్న, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## ఆయనకు రాజకీయంగా ఒక్క శత్రువు కూడా లేరు

పలు సూచనలు చేశారు. వాజ్‌పేయి అందించిన సుపరిపాలన సందేశాన్ని ప్రజల్లోకి, ముఖ్యంగా యువతలోకి బలంగా తీసుకెళ్లేందుకు ఈ యాత్రను నిర్వహిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గాన్ని చంద్రబాబు అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. వాజ్‌పేయిని 'రాజకీయ భీష్ముడు'గా అభివర్ణించారు. ఆయన శత జయంతి వేడుకల నేపథ్యంలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. దేశంలో సుపరిపాలనకు వాజ్‌పేయి బలమైన పునాదులు వేశారని, ఆయన అమలు చేసిన విధానాలే దేశాభివృద్ధికి బీజాలు వేశాయని కొనియాడారు. "వాజ్‌పేయికి రాజకీయంగా శత్రువులు లేరు. ప్రతి భారతీయుడు గర్వపడే నాయకత్వాన్ని ఆయన దేశానికి అందించారు" అని చంద్రబాబు పేర్కొన్నారు. వాజ్‌పేయి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. ఒక సాధారణ కుటుంబంలో జన్మించి, తన అవిరళ కృషితో అత్యున్నత స్థాయికి ఎదిగారని గుర్తుచేశారు. తొమ్మిదిసార్లు లోక్‌సభకు, రెండుసార్లు రాజ్యసభకు ఎన్నికవ్వడమే ఆయన గొప్పతనానికి నిదర్శనమన్నారు. కేవలం 18 ఏళ్ల వయసులోనే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న దేశభక్తుడని కొనియాడారు. 1998లో పోఖ్రాన్-2 అణుపరీక్షలు నిర్వహించి ప్రపంచానికి భారతదేశ సత్తాను చాటారని, కార్గిల్ యుద్ధంలో శత్రువులకు దీటైన జవాబు ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. వాజ్‌పేయి హయాంలో చేపట్టిన స్వర్ణ చతుర్భుజి (గోల్డెన్ క్వాడ్రిలేటరల్) రహదారి ప్రాజెక్టు దేశ గతిని మార్చేసిందని చంద్రబాబు అన్నారు. టెలికాం, విమానయాన రంగాల్లో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది కూడా ఆయనేనని తెలిపారు. "ఆయనతో నాకు వ్యక్తిగతంగా మంచి అనుబంధం ఉంది. రాష్ట్ర అభివృద్ధికి ఆయన ఎంతో సహాయం చేశారు. రాష్ట్రం తరఫున ఏది అడిగినా కాదనే వారు కాదు. ప్రజలకు ఏది ఉపయోగమో అదే చేసేవారు. విధానాల రూపకల్పనలో చాలా వేగంగా నిర్ణయాలు తీసుకునేవారు" అని చంద్రబాబు తన పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

ఎన్టీఆర్, వాజ్‌పేయిలను చూస్తే సుపరిపాలన ఎలా ఉండాలో అర్థమవుతుందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ కూడా ఒక విలక్షణమైన వ్యక్తిత్వమున్న నేత అని, ఆయన ఎప్పుడూ ప్రజలకు మంచి చేయాలనే తపనతో ఉండేవారని అన్నారు. "అప్పుడు అణుపరీక్షలు అయినా, ఇప్పుడు సిందూర్ ఆపరేషన్ అయినా.. నిన్నటి చతుర్భుజి అయినా, నేటి సాగర్‌మాల అయినా.. అన్నీ ఎన్డీయే పాలనలో విజయవంతమైన కార్యక్రమాలే" అని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా 2047 నాటికి దేశాన్ని ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారని, యువతకు గొప్ప స్ఫూర్తినిస్తున్నారని ఆయన ప్రశంసించారు.

## నిబంధనలు ప్రజలను వేధించడానికి కాదు: ఇండిగో సంక్షోభంపై మోదీ

ఇక ఈ అవాంతరాలకు ప్రధానంగా ఐదు అంశాలు కారణమని ఇండిగో ప్రాథమికంగా వెల్లడించింది. స్వల్ప సాంకేతిక లోపాలు, విమానాల షెడ్యూళ్లను మార్చడం, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, విమానయాన వ్యవస్థలో పెరిగిన రద్దీ దీనికి కారణం అని తెలిపింది. కొత్తగా అమల్లోకి వచ్చిన 'ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ ఫేజ్ 'రోస్టరింగ్ నియమాలు కూడా ఒక కారణంగా పేర్కొంది. ఇప్పటికే ఈ కొత్త నియమాలను కేంద్రం తాత్కాలికంగా పక్కనపెట్టిన సంగతి తెలిసిందే.

## దోచుకున్న లక్ష కోట్లు రిటర్న్ ఇవ్వండి... జగన్‌కు టీడీపీ నేత సవాల్

వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, ధర్మారెడ్డి పంచుకున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ గిఫ్ట్ డీడ్‌పై కేవలం ఛైర్మన్ ఒక్కరే సంతకం చేయడంపై హైకోర్టు కూడా అప్పట్లో ప్రశ్నించిందని గుర్తుచేశారు. తిరుమల కల్తీ నెయ్యి కుంభకోణంపై సుప్రీంకోర్టు ఆదేశాలతో సిట్ విచారణ జరుగుతోందని, ఈ కేసులో జగన్ సొంత బాబాయి వైవీ సుబ్బారెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్నారని సప్తగిరి ఆరోపించారు. పెద్ద తలలను కాపాడేందుకు చిన్న ఉద్యోగులను బలిపశువులను చేశారని విమర్శించారు. లడ్డూ ప్రసాదం తయారీ నుంచి ఇంజనీరింగ్ పనుల వరకు ప్రతీ దాంట్లోనూ అవినీతి జరిగిందన్నారు. గరుడ వారధి నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ జగన్ చేసిన విమర్శలను సప్తగిరి ప్రసాద్ తిప్పికొట్టారు. చంద్రబాబు హయాంలో 80 శాతం పనులు పూర్తయిన ప్రాజెక్టుపై, ఐదేళ్లు సీఎంగా ఉన్న జగన్ ఎందుకు విచారణ జరపలేదని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లను బెదిరించి ఎన్నికల నిధులు వసూలు చేయలేదని వెంకటేశ్వర స్వామిపై ప్రమాణం చేయగలరా అని జగన్, వైవీ సుబ్బారెడ్డి, భూమనలకు సవాల్ విసిరారు. రవికుమార్ పశ్చాత్తాపంతో డబ్బు తిరిగి ఇచ్చినట్లు, జగన్ కూడా దోచుకున్న లక్ష కోట్లు ప్రజలకు తిరిగిస్తే పుణ్యం దక్కుతుందని ఎద్దేవా చేశారు.

## జనవరి నుంచి పీడీఎస్ ద్వారా.. రాగులు, గోధుమ పిండి పంపిణీ

బియ్యం బస్తాలపై ఇప్పటికే ఈ విధానం అమలవుతోంది' అని మంత్రి వివరించారు.

**51 లక్షల టన్నుల ధాన్యం సేకరణ**

'ఈ ఏడాది రాష్ట్రంలో 51 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకు కేంద్రం అంగీకరించగా, ఇప్పటికే 17.30 లక్షల టన్నులు కొనుగోలు చేశాం. 2.60 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.4,120 కోట్లు జమ చేశాం. రాష్ట్రవ్యాప్తంగా 2,550 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, 16 వేల మంది సిబ్బంది, 32 వేల వాహనాలు పని చేస్తున్నాయి. 7.85 కోట్ల గోనె సంచులు అందించామ'ని మంత్రి మనోహర్ తెలిపారు. 'రాష్ట్రంలో ఎఫ్‌సీఐకి ప్రస్తుతం 7.85 కోట్ల టన్నుల నిల్వ సామర్థ్యం ఉండగా, మరో 3.87 కోట్ల టన్నుల మేర పెంచేందుకు కేంద్ర మంత్రి జోషీ అంగీకరించారు. ఇందుకోసం పీపీపీ విధానంలో స్టీల్ సైలోస్‌లు ఏర్పాటు చేస్తాం. వడ్లు అధికంగా పండించే ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో వీటిని నిర్మిస్తాం. తద్వారా ధాన్యం నిల్వనష్టాలు తగ్గి, గింజ నాణ్యత పెరుగుతుంది' అని వివరించారు.

## నెహ్రూ అసలైన విశ్వాస పాత్రుడైతే... సిసలైన విశ్వాస ఘాతకుడు మోదీనే: షర్మిల

నేతల పాత్రను ఆమె ప్రశ్నించారు. "స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ పాత తరం నేతలు ఎక్కడున్నారు? మత ఛాందసవాదులు ఎప్పుడైనా 'వందేమాతరం' అన్నారా? ఆర్ఎస్ఎస్ జాతీయ పతాకానికి సెల్యూట్ చేసిందా? 2002 వరకు ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయంపై జాతీయ జెండా ఎందుకు ఎగరలేదు?" అని షర్మిల నిలదీశారు. వివిధ వ్యవస్థలపై బీజేపీ అజమాయిషీ నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే నెహ్రూను దోషిగా చిత్రీకరించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. 'విభజించు - పాలించు' సిద్ధాంతంతో మోదీ ఓ అభినవ బ్రిటీషర్‌లా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. జాతీయ గీతాన్ని, వందేమాతరం స్ఫూర్తిని ఈ దేశంలో నిలబెట్టింది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని షర్మిల స్పష్టం చేశారు.

## పీఆర్, ఆర్డీ ఉద్యోగులతో నేడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ భేటీ

నేపథ్యంలో పవన్ కల్యాణ్ నిర్వహిస్తున్న ఈ సమావేశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ భేటీలో అన్ని కేడర్ల ఉద్యోగులతో పవన్ స్వయంగా మాట్లాడి, గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఎలాంటి విధానాలు అవలంబించాలనే దానిపై వారి అభిప్రాయాలు, సలహాలు తీసుకోనున్నారు. క్షేత్రస్థాయిలో పాలనను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

## అవినీతికి చెక్.. 'జీరో ఎర్రర్ రెవెన్యూ సిస్టమ్' ఏర్పాటే లక్ష్యం: మంత్రి అనగాని

రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మంగళవారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన సమీక్షలో ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా రూ.10,169 కోట్ల ఆదాయం సాధించాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా నిర్దేశించారని మంత్రి పేర్కొన్నారు. "అవినీతి, అక్రమాలను పూర్తిగా నిర్మూలించేందుకు పాస్‌పోర్ట్ ఆఫీసుల మాదిరిగా రిజిస్ట్రేషన్ కార్యాలయాలను మార్చాలని సీఎం సూచించారు.

వెబ్ ల్యాండ్‌లో చేసే ఏ మార్పు అయినా శాశ్వతంగా ఆన్‌లైన్‌లో నమోదయ్యే వ్యవస్థను అమలు చేస్తున్నాం" అని ఆయన వివరించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాల వల్లే రెవెన్యూ సమస్యలు పెరిగాయని అనగాని విమర్శించారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రతి జిల్లాకు ఒక జాయింట్ కలెక్టర్‌ను బాధ్యునిగా నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. "రాష్ట్రంలోని 26 జిల్లాల్లో భూ సమస్యల పరిష్కార బాధ్యత ఇకపై జాయింట్ కలెక్టర్లదే. 7,600 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి చేశాం. 22ఏ, ఫ్రీ హోల్డ్ వంటి సమస్యల పరిష్కారానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నాం" అని మంత్రి స్పష్టం చేశారు. పెండింగ్ అంశాలపై చర్చించేందుకు గురువారం మంత్రుల ఉపసంఘం సమావేశం కానుందని ఆయన తెలిపారు.

## విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్, కాపర్ వైర్లు

### దొంగిలించిన వ్యక్తులు అరెస్ట్

**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, డిసెంబర్ 9)**



విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్లు దొంగిలించిన వ్యక్తులను మంగళవారం పోలీసులు అరెస్ట్ చేశారు. గద్దల శివకోటి ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముద్దాయిలు నిశినం ఇర్మియ, చిగుర్ల ఆంజనేయులు, మహానందిగారి శ్రీనివాసులు అందరూ నంద్యాల జిల్లాగా పోలీసులు తెలిపారు. అందరు ఒకే గ్రామానికి చెందిన వారు. గతంలో అందరు వెదురు కర్రలు కొట్టుటకు అడవికి వెళ్ళేవారని, ఆ తరువాత వారందరు చెడు అలవాట్లకు బానిసై మద్యం సేవించుచూ చిన్న, చిన్న దొంగతనాలు చేస్తూన్నట్లు, ఈ క్రమంలో 2022 సంవత్సరంలో కూడ నంద్యాల, శిరివెళ్ల పోలీసు స్టేషన్ పరిధిలో దొంగతనాలు చేసి జైలుకు కూడ వెళ్ళి వచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలో గత మూడు నెలల నుండి కొమరోలు, రాచర్ల మండలాలలో నూతనంగా 11 కేవీ కరెంట్ లైన్లను ఏర్పాటు చేస్తుండగా, సదరు ముద్దాయిలు సుమారు 202 స్తంబాల కరెంట్ తీగను, అలాగే గిద్దలూరు, కంభం, పెద్దారవీడు పోలీసు స్టేషన్‌ల పరిధిలో గల కరెంట్ ట్రాన్స్ఫార్మర్‌ను పగులగొట్టి అందులో గల కాపర్ వైర్ లను దొంగిలించినట్లు పేర్కొన్నారు. కొమరోలు మండలంలోని బాలిరెడ్డిపల్లి, చింతలపల్లి, మాధవపల్లి, హసనాపురంలో నేరం జరిగిన ప్రదేశంగా గుర్తించామన్నారు. ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు సూచనల మేరకు మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు పర్యవేక్షణలో గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, కొమ్మరోలు ఎస్ఐ నాగరాజు, రాచర్ల ఎస్ఐ కోటేశ్వరరావు తన సిబ్బందితో కలిసి అన్ని కోణాలలో, సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేస్తున్నారు. ఈ దర్యాప్తు సందర్భంగా ముద్దాయిలు కలిసి దొంగిలించిన వస్తువులను మార్కాపురంలో అమ్మేందుకు చిగుర్ల ఆంజనేయులు ఆటోలో తరలిస్తుండగా మార్గ మధ్యలో నారాయపల్లి క్రాస్ రోడ్డు వద్దకు వచ్చే సరికి కొమరోలు ఎస్ఐకి వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకుని విచారించి అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి పైన పేర్కొన్న దొంగిలించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నామన్నారు. దొంగలించబడిన వస్తువులు, స్వాధీన పరుచుకున్న వస్తువులు 15,100 మీటర్ల పొడవు 11కేవీ అల్యూమినియం కరెంట్ వైరు, 45 కేజీల బరువు కాపర్ వైరు వాటి విలువ మొత్తం సుమారు రూ.3,85,000లు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ కేసులో దొంగిలించిన వస్తువులను స్వాధీనం చేసుకోవటంలో, అలాగే ముద్దాయిలను అరెస్ట్ చేయటంలో ప్రతిభ కనపర్చిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## నియోజకవర్గంలోని పలు రోడ్ల నిర్మాణానికి 21.66కోట్ల నిధులు మంజూరు

**రాష్ట్రంలో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో ఉన్న గ్రామీణ రోడ్లకు మహర్దశ**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి గొట్టిపాటి**

**గత ప్రభుత్వ హయాంలో మరమ్మతులకు నోచుకోని పంచాయతీరాజ్ రోడ్లు**

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, డిసెంబర్ 9)**




అద్దంకి నియోజకవర్గానికి పంచాయతీరాజ్ శాఖ నుంచి కీలకమైన రోడ్ల నిర్మాణ పనులకు ప్రభుత్వం నుంచి రూ 21.66కోట్ల నిధులు మంజూరైనట్లు ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లకు నియోజకవర్గ ప్రజల తరపున మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మరమ్మతులకు నోచుకోని పంచాయతీరాజ్ రోడ్లను పునర్నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగానే అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి పలు రోడ్లకు ప్రభుత్వం నిధులు మంజూరు చయడం జరిగిందన్నారు.

**మంజూరైన రోడ్లు, నిధులు వివరాలు:**

రూ.1.93 కోట్లతో దైవాలరావూరు నుండి పమిడిపాడు వరకు (వయా బొల్లవరప్పాడు) రోడ్డు అభివృద్ధి. రూ.2.28 కోట్లతో ఎన్.ఆర్.టీ రోడ్డు నుంచి బొడ్డువానిపాలెం వరకు రోడ్డు నిర్మాణం. రూ.1.60 కోట్లతో ఎంఆర్ రోడ్డు నుంచి ఓల్డ్ మద్రాస్ రోడ్డు వరకు (వయా కె. రాజుపాలెం, కొరిశపాడు మండలం) రోడ్డు అభివృద్ధి. రూ.4.10 కోట్లతో కొండమంజులూరు గ్రామం నుండి కల్లంవారిపాలెం గ్రామం వరకు రోడ్డు నిర్మాణం. రూ.4.35 కోట్లతో ఉప్పుమాగులూరు గ్రామం నుండి కొణిదెన గ్రామం వరకు రోడ్డు అభివృద్ధి. రూ.2.91 కోట్లతో బొమ్మనంపాడు నుండి చెరుకుంపాలెం వరకు రోడ్డు నిర్మాణం. రూ.3.25 కోట్లతో కాకానివారిపాలెం నుండి బొమ్మనంపాడు వరకు రోడ్డు అభివృద్ధి. రూ.1.24 కోట్లతో నాగులపాడు నుండి కొంగపాడు డొంక వరకు రోడ్డు నిర్మాణం. ఈ రోడ్ల అభివృద్ధి పనుల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో కూడా అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## ప్రకాశం జిల్లా డీఈఓగా సీవీ రేణుక

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 9)**
రాష్ట్రవ్యాప్తంగా జరిగిన డీఈఓల సాధారణ బదిలీలలో భాగంగా ప్రకాశం జిల్లా డీఈఓ కిరణ్ కుమార్ బదిలీ అయ్యారు. ఆయనకు గుంటూరు జిల్లా బోయపాలెం డైట్ కళాశాలకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో గుంటూరు జిల్లా డీఈఓ సీవీ రేణుకను నియమించారు. ఆమె త్వరలో ప్రకాశం జిల్లా డీఈఓగా బాధ్యతలు చేపట్టనున్నారు.

# ఉత్పత్తి రంగాల వైపు బ్యాంకర్లు దృష్టి సారించాలి

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 9)**
ఉత్పత్తి రంగాలవైపు బ్యాంకర్లు దృష్టి సారించాలని, జీవనోపాధుల వృద్ధికి అధిక రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. జిల్లాస్థాయి బ్యాంకర్ల కమిటీ సమీక్ష సమావేశం కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. పొదుపు మహిళల్లో ఆర్థిక స్వేచ్ఛ సాధించేలా స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు అధిక ప్రోత్సాహం ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. ఆర్థిక అభివృద్ధి ద్వారానే మహిళలు స్వేచ్ఛగా జీవించడం సాధ్యమని కలెక్టర్ అన్నారు. మహిళలు ఆత్మస్థైర్యంతో ఎదిగే అవకాశాలు బ్యాంకర్లు కల్పించాలన్నారు. సూక్ష్మ, మధ్య, చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పొదుపు మహిళలకు విధిగా రుణాలిస్తే జీవనోపా ఉపాధులు పెరుగుతాయని సూచించారు. జిల్లాలో ప్రాధాన్యత రంగాలకు రూ. 13,792.66 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు



రూ. 8,315 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. ప్రాధాన్యత లేని రంగాలకు రూ. 20.27 కోట్లు రుణాలు లక్ష్యం కాగా ఇప్పటివరకు

4

# క్విస్ లో ముగిసిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ - 2025

### రెండు రోజుల పాటు ఉత్సాహంగా నిర్వహణ
### 18 టీమ్ లకు ఆతిథ్యం ఇచ్చిన క్విస్
### ముఖ్య అతిథిగా ఆంధ్రకేసరి వీసీ మూర్తి





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 9)**
కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్, అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) జాతీయ స్థాయిలో నిర్వహించిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ - 2025 గ్రాండ్ ఫినాలె మంగళవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఆతిథ్యం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కళశాల రామానుజన్ సెమినార్ హాల్‌లో మంగళవారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. రెండు రోజుల పాటు 18 టీమ్‌లకు చెందిన 126 మంది విద్యార్థులు ప్రాబ్లమ్స్ స్టేట్ మెంట్లకు కనుక్కున్న పరిష్కారాలను జ్యూరి మెంబర్లు ఎవాల్యుయేట్ చేసి ఒక్కో ప్రాబ్లమ్ స్టేమ్ మెంట్‌లో ఒక్కొక్కరిని విజేతగా ప్రకటించారు. మెడ్, హెల్త్, బయోటెక్, స్టూడెంట్ ఇన్నోవేషన్ ఆన్ మిస్ లీనియస్, ఎనర్జీ రెన్యూవల్ అండ్ కన్జర్వేటివ్ సిస్టమ్, సస్టైనబులిటి స్టేట్ మెంట్స్ లో ఒక్కొక్కరికి బహుమతి రాగా ఇండియన్ హెరిటేజ్ అండ్ కల్చర్ విభాగంలో మాత్రం రెండు టీమ్ లు బహుమతులను గెలుచుకున్నాయి. హ్యాకథాన్ లో గెలుపొందిన జట్లకి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ డీవీఆర్ మూర్తి ఒక్కో టీమ్ కి రూ. 1.50. లక్షల నగదు బహుమతిని అందజేశారు.

4

# ఏపీ టెట్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ పి రాజాబాబు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 9)**
జిల్లాలో ఏపీ టెట్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆయన ఛాంబర్‌లో ఏపీ టెట్ పరీక్షల నిర్వహణపై అధికారు లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏపీ టెట్ పరీక్షలు ఈనెల 10వ తేదీ నుండి 21వ తేదీ వరకు నిర్వహించ డానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. ఈనెల 10వ తేదీ నుండి 21వ తేదీ వరకు జిల్లాలో జరిగే టెట్ పరీక్షలకు 810 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని ఆయన చెప్పారు. జిల్లాలో టెట్ పరీక్షలు నిర్వహించడానికి 8 కేంద్రాలను ఏర్పాటు చేశామని పరీక్షలు నిర్వహించడానికి ప్రత్యేక అధికారులను కూడా నియ మించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈనెల 10వ తేదీ నుండి జరిగే టెట్ ప రీ క్ష ల ం



ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3. 30 గంటల నుండి సాయంత్రం5 గంటల వరకు రెండవ సెషన్ పరీక్షలు నిర్వహించ డం జరుగుతుందని ఆయన చెప్పారు. టెట్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థు లు పరీక్షాకేంద్రాల్లోకి గంట ముందుగా చేరుకోవాలని ఆయన చెప్పారు. టెట్ పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లకు అనుమతి లేదని ఈ

4

# ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 8)**
జిల్లాలో ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి జల సురక్ష, స్కబ్ టైఫస్ జ్వరాలు, ప్రధాన మంత్రి సూర్యఘర్, గృహనిర్మాణాలు, క్యాటిల్ షేడ్స్ నిర్మాణాలు, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై జిల్లాకలెక్టర్ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు త్రాగునీ సురక్షితమైన త్రాగునీరు అందించ డానికి జలసురక్ష మాసంగాఈ నెల రోజులు పాటు త్రాగునీటి పథకాలను పరిశుభ్రం చేయటం, పైప్ లైన్లు, త్రాగునీటి బోర్లు మరమ్మత్తులు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని అధి కారులను ఆదేశించా మని ఆయన చెప్పారు. జిల్లాలో 856 ఓవర్ హెడ్ ట్యాంకులు ఉంటే ఇప్పటికే 500 కు పైగా త్రాగునీటి ట్యాంకుల ను శుభ్రపరచడం జరిగిందని కలెక్టర్ చెప్పారు. మిగతావి కూడా ఈ నెలచివరి లోగా శుభ్రం చేయాల ని అధికారులను ఆదేశించామన్నారు. గ్రామాల్లో త్రాగునీటి ఓ. హెచ్.ఆర్ ట్యాంకు లను పరిశుభ్రం చేసే కార్యక్రమాలగురించి ప్రజలకు తెలియ జేయాలని ఆయన చెప్పారు. గ్రామాల్లో ప్రజలకు సురక్షితమైన త్రాగునీరుఅందిస్తు న్నామనే భరోసాను ప్రజలు కల్పించాలని అధికారులకు ఆయన చెప్పారు. మండల స్థాయిలో అధికారులు వారంలో మూడు రోజులుపాటు గ్రామాల్లో పర్యటించా లని ఆయన చెప్పారు. మండలస్థాయి అధికారులు గ్రామాల్లో తిరిగి ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తెలుసు కొని పరిష్కరించే దిశగాపనిచేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో స్కబ్ టైపస్ జ్వరం గురించి ప్రజలు ఆందోళన చెందకుండా అవగాహన కల్పించా లని ఆయన అధికారు లను ఆదేశించారు. జిల్లాలోనిఅన్ని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచిత వైద్య సేవలు, మందులు అందు బాటులోఉన్నాయని ప్రజలుఈఅవ కాశాన్ని వినియోగించుకోవాల ని ఆయన చెప్పారు. జిల్లాలో సూర్యగర్ పథకంక్రింద సోలార్ విద్యుత్ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరు విని యోగించుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రిందమంజూరు చేసిన క్యాటిల్ షెడ్ల నిర్మాణా లు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ మంజూరు చేసిన గృహ నిర్మాణా లను ఉగాది నాటికి పూర్తి చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జోసఫ్ కుమార్, ట్రాన్స్ కో ఎస్ఈ వెంకటేశ్వరరావు, గ్రామీణ నీటిసరఫరాశాఖ ఎస్ఈ బాల శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.





# క్విస్ లో ముగిసిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ - 2025




ఈ సందర్భంగా గెలుపొందిన జట్టులోని విద్యార్థులకు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి దేవి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విద్యార్థులకు ఇలాంటి హ్యాకథాన్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని వాళ్లు అభిప్రాయపడ్డారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ డీవీఆర్ మూర్తి మాట్లాడుతూ ఇలాంటి హ్యాకథాన్‌లు విద్యార్థులు బుర్రలకు పదును పెట్టేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. కొత్త కొత్త ఆవిష్కరణలకు ఇవి దోహదపడతాయని చెప్పారు. రెండో రోజు వివిధ నోడల్ సెంటర్లలోని పోటీదారులను ఉద్దేశించి కేంద్ర మంత్రి సుకందర్ మజుందార్ మాట్లాడారు. ఈ హ్యాకథాన్ గురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీకి సంబంధించి ప్రత్యేక వీడియోను ప్రదర్శించారు. అనంతరం కొంతమంది విద్యార్థులతో కేంద్రమంత్రి ముచ్చటించారు. వారు చేస్తున్న ప్రాజెక్టుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఐసీటీఈ తరపున నోడల్ ఇంఛార్జ్ డాక్టర్ శృతి భార్గవ చౌబే, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి హనుమంతరావు, డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, కన్వీనర్ డాక్టర్ బుజ్జిబాబు, కో కన్వీనర్ డాక్టర్ కేవీజే భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

### 36 గంటల పాటు సాగిన పోటీ....

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ జాతీయస్థాయిలో 60 నోడల్ సెంటర్లలో జరుగుతుండగా వాటిల్లో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఒకటి. సాఫ్ట్ వేర్ ఎడిషన్‌కి సంబంధించి మొత్తం 36 గంటల పాటు పోటీలు నిర్విరామంగా కొనసాగాయి. నాలుగు ప్రాబ్లమ్ స్టేట్ మెంట్లపై విద్యార్థులు పరిష్కారాలు కనుగొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రిఫ్రెష్మెంట్స్‌గా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు సైతం నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు క్విస్ కళాశాల అందించిన ఆతిథ్యం పై సంతృప్తి వ్యక్తం చేశారు. తెలుగు వంటకాల రుచులు అద్భుతంగా ఉన్నాయని వాళ్లంతా చెప్పుకొచ్చారు. 36 గంటల పాలు కోడింగ్ చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసినట్లు పోటీదారులు వెల్లడించారు. ఈ సందర్భంగా క్విస్ యాజమాన్యానికి ఆయా జట్లలోని విద్యార్థులు, మెంటార్లు ధన్యవాదాలు తెలియజేశారు.

### హ్యాకథాన్‌లో విజేతల వివరాలు...

రిచ్ కల్చర్ హెరిటేజ్ ట్రడిషన్స్, శ్రీ కృష్ణ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్, నేతాజి సుభాష్ యూనివర్సిటీ అండ్ టెక్నాలజీ జట్లు. మెడ్, బయో, ఎడ్యు టెక్, లక్ష్మీ నారాయణ కాలేజి ఆఫ్ టెక్నాలజీ భోపాల్ జట్టు. మిస్ లీనియస్, శ్రీ సాయిరామ్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ. రెన్యూవబుల్ ఎనర్జీ, మహావీర్ యూనివర్సిటీ.

# ఉత్పత్తి రంగాల వైపు బ్యాంకర్లు దృష్టి సారించాలి




రూ.23.03 కోట్లు రుణాలు ఇచ్చినట్లు వివరించారు. ప్రాధాన్యత లేని రంగాలలో 113.62 శాతం రుణ పంపిణీ జరిగిందన్నారు. ఇతర రంగాలకు రూ.421.04 కోట్లు లక్ష్యం కాగా, ఇప్పటివరకు రూ.131.70 కోట్లు రుణాలు పంపిణీ చేశామన్నారు. మొత్తంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.15,820 కోట్లు రుణాలు లక్ష్యంకాగా, నేతికి రూ.10,618 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. నేటికీ 67.13 శాతం లక్ష్యాలు సాధించగా, రానున్న మూడు నెలల్లో పురోగతి సాధించాలన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన బాపట్ల జిల్లాలో వ్యవసాయ రంగానికి రూ.12,080 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యం ఉందన్నారు. ప్రస్తుతం రూ.7,416 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. పొదుపు మహిళలు జిల్లాలో అధికంగా ఉన్నందున 32,479 సంఘాలకు రుణం ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. 10,957 సంఘాలకు రుణాలు మంజూరు కాగా, ప్రస్తుతం 3,979 సంఘాలకు మాత్రమే రూ.604.02 కోట్లు మాత్రమే రుణాలు ఇవ్వడం ఏమిటని కలెక్టర్ ఆరా తీశారు. పొదుపు మహిళలకు అధికంగా రుణ సదుపాయం కల్పించాల్సి ఉండగా, ఆశించిన స్థాయిలో రుణాలు ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాలలో పొదుపు మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబాలు స్థిరమైన ఉపాధిని పొందుతాయన్నారు. బ్యాంకర్లు మానవతా దృక్పథంతో పనిచేయాలని సూచించారు. యూనిట్ల స్థాపనకు ప్రోత్సహించాలన్నారు. కౌలు రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 8వేల మంది కౌలు రైతులకు సి సి ఆర్ సి కార్డులు ఇవ్వాలని లక్ష్యం కాగా, నేటికి 2,254 కార్డులు జారీపై ఆరా తీశారు. కౌలు రైతులకు రూ.వంద కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యం నిర్దేశించుకుంటే కేవలం రూ.13.62 కోట్లు విడుదల చేయడమేమిటని బ్యాంకర్లను ప్రశ్నించారు. వ్యవసాయ రంగం అధికంగా ఉన్న జిల్లాలో ఇలా ఉండరాదని, కౌలు రైతులకు కార్డులు రుణ సదుపాయం కల్పించాలన్నారు. మత్స్యకారులకు 2,378 కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వాలని లక్ష్యం కాగా, 7,228 కార్డులు ఇచ్చినప్పుడు కౌలు రైతులకు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని నిలదీశారు. ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్.బి.ఐ ఎల్డిఓ అభిషేక్, ఎల్ డి ఎం శివకృష్ణ, నాబార్డ్ డీడీఎం రవికుమార్, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ మాధురి, వివిధ జాతీయ బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ టెట్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి



విషయాన్ని గమనించాలని ఆయన అభ్యర్థులకు తెలియజేయాలన్నారు. ఏపి టెట్ పరీక్షలకు ఉదయం పూట 510 మంది విద్యార్థులు సాయంత్రం జరిగే పరీక్షలకు 300మంది అభ్యర్థు లు హాజరుకాను న్నట్లు ఆయన చెప్పారు. ఈ నెల10వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరిగే ఏపీ టెట్ పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో టెట్ పరీక్షలు జరిగే కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. టెట్ పరీక్షలు నిర్వహించే కేంద్రాలలో అంతరా య లేకుండా విద్యుత్ సరఫరాచేయాలని ఆయన విద్యుత్ శాఖ అధికారులకు చెప్పారు. ఈ సమావేశంలో డైట్ ప్రిన్సిపల్ ఎస్. సుబ్బారావు, డిప్యూటీవ్ డిఈఓ చంద్రమౌళి, ఏ డి వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# 31 నుంచి జనవరి 4 వరకు విశాఖలో జరిగే సిఐటియు జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

## బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మహాసభలు కరపత్రాల ఆవిష్కరణ

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, డిసెంబర్ 9)




బద్వేలు పట్టణంలో స్థానిక నాలుగు రోడ్ల కూడలి బిల్డింగ్ కార్మికుల అడ్డా వద్ద డిసెంబర్ 31 తేదీ నుంచి జనవరి 4 తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు 18వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని ఏపీ బిల్డింగ్ ఏ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ కన్వీనర్ యం.చిన్ని మాట్లాడుతూ 2025 డిసెంబర్ 31 తేదీ నుంచి 2026 జనవరి 4 వరకు జాతీయ మహాసభలు విశాఖపట్నంలో జరగనున్నాయన్నారు. ఈ మహాసభలకు దేశ వ్యాప్తంగా 2 వేల మంది ప్రతినిధులు, 10 దేశాలు నుంచి కార్మిక సంఘాల నాయకులు హాజరు కానున్నారన్నారన్నారు. జనవరి 4 తేదీన లక్ష మందితో బహిరంగ సభ జరగనుందని తెలిపారు. డిసెంబర్ 27 నుంచి జనవరి 2 తేదీ వరకు సాంస్కృతిక ఉత్సవాలు జరగనున్నాయని తెలిపారు. సాంస్కృతిక ఉత్సవాలకు ప్రముఖ సినీ నటులు ప్రకాశ రాజ్, సుద్దాల అశోక్ తేజ్, సింగర్ మంగ్లీ మరి కొంతమంది హాజరు కానున్నారని తెలిపారు. బద్వేలు పట్టణంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జనవరి 4 తేదీన జరగనున్న బహిరంగ సభను, సాంస్కతిక ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. మహాసభల్లో కార్మికులను బానిసలుగా చేసే లేబర్ కోడ్లు రద్దు కోసం, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనీ, కనీస వేతనం నెలకు రూ.26,000లు ఇవ్వాలని, స్కీం వర్కర్లను, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, డైలీవేజ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, బిల్డింగ్ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలనీ, బిల్డింగ్ కార్మికుల పెండింగ్ క్లైమ్ లను పరిష్కరించాలని, హమాలీ, ఆటో, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ తదితర అసంఘటిత రంగ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలనీ, విద్యా, వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగించాలనీ, కనీస పెన్షన్ నెలకు రూ.9 వేలు ఇవ్వాలనీ, ఓపిఎస్‌ను అమలు చెయ్యాలనీ, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చెయ్యాలనీ మహాసభల్లో తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు,కార్మికులు సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ నాయకులు విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 9)

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా ఆదేశాల మేరకు మంగళవారం మార్కాపురం పట్టణంలో గడియారం స్తంభం దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ జన్మదినం శుభ సందర్భంగా కేక్ కట్ చేసి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అబ్దుల్లా, షేక్ ఖాసిం, షేక్ ఇమ్రాన్, యూత్ లీడర్ షేక్ అల్తాఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యల్లో పాల్గొన్నారు.

# జిజిహెచ్ నందు అన్ని రకాల యూజర్ చార్జీలు, చెల్లింపులు, డొనేషన్స్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 9)

ఇక నుంచి డిజిటల్ రూపంలో మాత్రమే తీసుకోబడతాయి అని ఈ విషయాన్నీ జిల్లా ప్రజలందరూ గమనించాలని జి జి హెచ్ సూపరెంటెండెంట్ డా ఎస్ మాణిక్య రావు తెలిపారు. పారదర్శకత, జవాబుదారీ తనం పెంచే దిశగా చర్యలు తీసుకున్నామన్నారు. జి జి హెచ్ లో స్పెషల్ రూమ్స్ చెల్లింపులు, పాత రిమ్స్ లో ఉన్న షాప్స్, క్వార్టర్స్ , జి జి హెచ్ లో షాపులు, మెడికల్ బోర్డు ఫీజులు, నర్సింగ్ అప్రెంటిస్ ఫి, మెడికల్ సర్టిఫికెట్స్, వయసు ధ్రువీకరణ పత్రాలు , జి ఎన్ ఎం ఫీజులు, లాంటి అన్ని రకాల చెల్లింపులు ఇక మీదట డిజిటల్ రూపంలో జరుగుతాయి అన్నారు. ఇందుకోసం నిర్ధేశిత ప్రదేశాల్లో క్యూఆర్ కోడ్ అందుబాటులో ఉన్నాయన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లింపు అనంతరం సంబంధిత కార్యాలయ సిబ్బందికి రసీదు చూపించాలన్నారు. డిజిటల్ ఇండియా మిషన్ లో భాగంగా అవినీతికి ఆస్కారం లేని ఈ డిజిటల్ చెల్లింపులను ప్రోత్స హిస్తున్నామన్నారు. అంతే కాకుండా వివిధ రంగాల సేవా తత్పరులు, పారిశ్రామిక వేత్తలు ఈ డిజిటల్ చెల్లింపుల ద్వారా విరాళాలు కూడా ఇవ్వవచ్చు అని తెలిపారు. యునియన్ బ్యాంకు హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ పేరుతో ఈ చెల్లింపులు ఉంటాయన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో కఠినంగా వ్యవహరించాలి

వినుకొండలో ఎక్కడా గంజాయి, డ్రగ్స్ మాట వినిపించకూడదు

గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఉండేలా శాంతి కమిటీలు ఏర్పాటు చేయాలి

పోలీసుల సమీక్షలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు స్పష్టం



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 9)

నియోజకవర్గంలో ప్రతిచోట శాంతిభద్రతల పరిరక్షణలో కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. ఎక్కడా అసాంఘిక శక్తుల్ని ఉపేక్షించవద్దని, గంజాయి, డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. నేరప్రవృత్తి గలవారి కదలికలు ముందుగానే గుర్తించి చర్యలు చేపట్టాన్నారు. మంగళవారం ఈ మేరకు వినుకొండ పట్టణ, గ్రామీణ పోలీస్ స్టేషన్ల సీఐలు ప్రభాకర్, బ్రహ్మయ్యతో సమీక్షా సమావేశం నిర్వహించారు చీఫ్ విప్ జీవీ. మరీ ముఖ్యంగా మహిళల భద్రత విషయంలో వచ్చే ఫిర్యాదులను అత్యంత అప్రమత్తత, వేగం గా స్పందించాలని దిశా నిర్దేశం చేశారు. గ్రామాల్లో ప్రశాంత వాతా వరణం ఉండాలని, అవసరమై తే సమస్యాత్మక ప్రాంతాల్లో గట్టి నిఘా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గ్రామాల్లో చిన్న చిన్న గొడవలు, వాగ్వాదాలు పెద్ద సమస్యలకు దారితీయకుండా ముందే జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫ్యాక్షన్ గొడవలు ఉన్న చోట్ల ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా గ్రామాల్లో శాంతి కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని, అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. చట్టాలు, యువత లో మాదక ద్రవ్యాల ప్రమాదాలు, సైబర్ నేరాలు, మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

# ధాన్యం విక్రయించే వారికి గోనె సంచులు ఉచితం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్









(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 9)

రైతు సేవ కేంద్రాలలో ధాన్యం విక్రయించే వారికి గోనె సంచులు ఉచితంగా ఇస్తాం, రైతులే సంచులు తెచ్చుకుంటే డబ్బులు ఇస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ స్పష్టం చేశారు. కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామం, యేట్రవారిపాలెం గ్రామం, సమ్మెటవారిపాలెం గ్రామాలలో కలెక్టర్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. వివాదాస్పదమైన ప్రభుత్వ భూమిని పరిశీలించారు. కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్ లలో కలియతిరిగారు. వ్యాపారాలు బాగానే సాగుతున్నాయా అంటూ చిరు వ్యాపారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చేపలు ఎక్కడ పట్టుకుంటారు, విక్రయించడంలో ఇబ్బందులు, సమస్యలు, ఎంత ఆదాయం వస్తుదంటూ ఆరా తీశారు. ఇప్పటికీ ఖాళీగా ఉన్న దుకాణాలను ఆసక్తిగా ఉండే అర్హులైన వారికి కేటాయించాలన్నారు. అనంతరం గ్రామ సచివాలయం, రైతు సేవ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం పంట సాగు చేసిన రైతులు ఎట్టి పరిస్థితుల్లో నష్టపోరాదనే ఉద్దేశంతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. మీరు పండించిన వారి పంట కోత ముగియగానే ఎక్కడ విక్రయిస్తారు. ఎంత డబ్బులు వస్తాయని రైతులతో మాట్లాడారు. బయట మార్కెట్లో ఉన్న ధరపై ఆరా తీశారు. అంతకంటే ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, రైతు సేవ కేంద్రాలకు వచ్చి మీ ధాన్యాన్ని అమ్ముకోవచ్చని రైతులకు సూచించారు. మీ ధాన్యం ఆరబెట్టుకోవడానికి టార్పాలిన్ పట్టలను ప్రభుత్వమే ఇస్తుందన్నారు. ఇక్కడ మీ ధాన్యం తెచ్చుకోవడానికి గోనె సంచులు ఉచితంగా ఇస్తామన్నారు. గోనె సంచులు మీరే తెచ్చుకుంటే అందుకు డబ్బులు ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. రైతు సేవ కేంద్రాల వద్ద వాహనాలు అందుబాటులో ఉన్నాయని, రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఆర్ ఎస్ కె లో సిద్ధంగా ఉన్న 1,233 గోనె సంచులను ఆయన పరిశీలించారు. రైతులకు వాటిని చూపించి, మీకోసమే సిద్ధంగా ఉన్నాయని వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకుని మేలు పొందాలని కోరారు. ఆయన వెంట ఆర్డిఓ పి.గ్లోరియా, పౌరసరఫరాల సంస్థ డిఎం శ్రీలక్ష్మి, మండల తహసిల్దార్ షాకీర్ పాషా, తదితరులు ఉన్నారు.

## కెవియన్‌యల్ ప్లస్ కళాశాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 9)

శీలంవారిపల్లి గ్రామంలోని కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ హై స్కూల్ ప్లస్ కళాశాలను మంగళవారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ పరశీలకులు కదిరి బాబురావు సందర్శించారు. ఈ సందర్భంగా హైస్కూల్ ప్లస్ కళాశాలలో విద్యార్థులు ఎంత మంది హాజరు అవుతున్నారు. ఉత్తీర్ణత శాతం ఏ విధంగా ఉంది అని ఉపాధ్యాయులను కదిరి బాబురావు అడిగి తెలుసుకున్నారు.అదేవిదంగా విద్యార్థులు బాగా కష్టపడి చదువుకొని మంచి ఫలితాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు.

## రైతు సేవా కేంద్రాలలో పొలం పిలుస్తుంది





(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 9)

మండలంలోని తలమల్ల, ఉప్పలపాడు రైతు సేవా కేంద్రాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యసాయ అధికారి శ్రీనివాసులు కంది, మిరప పంటలని పరిశీలించడం జరిగింది. ఈ పంటలో మారుకా మచ్చల పురుగుని గమనించడం జరిగింది. ఈ పురుగు లార్వాలు ఆకు, పూత మరియు కాయలను గుచ్ఛంగా మార్చి లోపల గూడు చేసి పెరుగుతాయి. లార్వా పువ్వు పిందె కాయలోనికి వెళ్లి వాటిని డొల్ల చేస్తుంది. కాయలను తొలిచిన రంధ్రం వద్ద దీన్ని రెట్టలు ఉండును ఈ పురుగు ఎక్కువ కాలం గూడులో ఉండటం లేక కాయలోపల పెరగడం వలన అదుపు చేయడం కష్టమవుతుందని తెలిపారు. ఈ పురుగు నివారణకు ఎకరానికి 10 చొప్పున లింగాకర్షకబుట్టలు పంట కంటే ఒక అడుగు ఎత్తులో అమర్చుకోవడం వలన మగరెక్కల పురుగులను ఆకర్షించడం ద్వారా పురుగు ఉధృతి తగ్గించవచ్చును. అదేవిధంగా పురుగులను తినే పక్షులు వాలటానికి వీలుగా పంగల కర్రలను పెట్టడం వలన వీటిపై పక్షులు కూర్చొని పొలంలో పురుగులను తింటాయన్నారు. పైరు పూత దశ కు రాకముందే జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పంట వేసిన 30 రోజుల నుండి ప్రతి పది రోజులకు ఒకసారి 5% వేప గింజల కషాయం లేదా వేప నూనె 5ఎంఎల్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అన్నారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే క్లోరి ఫైరిఫాస్ 500 ఎంఎల్ లేదా నోవల్యూరాన్ 200 ఎంఎల్ లేదా ఫ్లూ బెండమైడ్ 20%డబ్ల్యూ జీ 40 గ్రాములు లేదా ఎమామెక్టిన్ బెంజోయెట్ 80గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి మందును మార్చి మార్చి వారానికి ఒక సారి పిచికారి చేయాలి అన్నారు. కంది పంటలో వెర్రి తెగులు గమనించడం జరిగింది ఈ తెగులు సోకిన మొక్క లేదా ఆకుపచ్చ రంగు గల చిన్న ఆకులను విపరీతంగా పెరుగుతుంది. పూత పూయదు ఈ తెగులు నల్లి ద్వారా వ్యాపిస్తుంది. ఈ నల్లి నివారణకు లీటర్ కు నీటికి 3 గ్రాములు నీటిలో కరిగే గంధకం పొడి లేక 2ఎంల్ ప్రొప్రాగైట్ (ఓమైట్ ) అనే మందులను వారానికి ఒకసారి రెండు ద పాలుగా పిచికారి చేసి నివారింప చెయ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యానవన అధికారి ధనలక్ష్మి మాట్లాడుతూ ఆయా శాఖ పరిధిలో గల అన్ని రకాల పథకాల పై రైతులకు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వరల్డ్ ఆరెంజ్ డే




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 9)

ఆంధ్రప్రదేశ్ మహిళా భ్యుదయ సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శక్తి సదన్‌లో వరల్డ్ ఆరెంజ్ డే ,యువతులపై జరిగే అత్యాచార వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మహిళలందరూ ఆరెంజ్ రిబ్బన్లులు ధరించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు బాలికలపై హింస వ్యతిరేక దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన నేపథ్యాన్ని పురస్కరించుకొని ప్రపంచ ఆరెంజ్ డే అనే నిదానం తో ఐక్యరాజ్యసమితి సమితి ఇచ్చినటువంటి పిలుపుమేరకు ఈ కార్యక్రమం జరిగింది.. ఆరెంజ్ డే అంటే ఆరెంజ్ కలర్ శాంతికి క్రియేటివిటీకి సింబాలిజంగా వాడతారని.. బాలికలపై జరిగే అత్యాచారాలు నిరోధించి ప్రపంచమంతా శాంతియుతంగా ఉత్సాహంగా ఉండాలని ఐక్యరాజ్యసమితి ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని సభకు అధ్యక్షత వహించిన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు తేళ్ల అరుణ అన్నారు. స్త్రీలు తమ ఆత్మ గౌరవం కాపాడుకునేందుకు తాము చైతన్యవంతం కావాలని మాజీ ఎంపీపీ నాళం నరసమ్మ అన్నారు. యువతులు అవకాశాలు అందిపుచ్చుకునేందుకు కావలసిన రక్షణను సమాజం కల్పించాలని అందుకు యువతులు ధైర్యంతో ముందడుగు వేయాలని సమితి కోశాధికారి బీరం అరుణ అన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి సదన్ సిబ్బంది సిహెచ్ కనకదుర్గ, గుంటూరు శ్రీదేవి, పి నాగేంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు. అందరూ ముక్తకంఠంతో బాలికా చైతన్యం కోసం ప్రతిజ్ఞ చేశారు.

## వత్తిడిని జయించండి విజయం సాధించండి

### విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 9)

గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కనిగిరి పట్టణంలో స్థానిక ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థులకు వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఒత్తిడిని జయించండి విజయాన్ని సాధించండి అనే అంశం పై మోటివేషన్ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజబాబు ప్రభుత్వ వసతి గృహాలను అధికారులు దత్తత తీసుకోవాలని చెప్పిన పరిణామములో వసతి గృహ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, లక్ష్యసాధన,చదువు పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన మాస్టర్ రిసోర్స్ పర్సన్ (పి ఆర్) గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విజయం అనేది ఒక్కరోజులో రాదని ప్రతీ రోజు చేసే చిన్న ప్రయత్నాలే భవిష్యత్తులో పెద్ద విజయాలకు దారితీస్తాయని అన్నారు. విద్య అనేది మీ జీవితాన్ని మారుస్తుంది అని ప్రేరణాత్మక సందేశం అందించారు. అదే విధంగా క్రమశిక్షణ నిరంతర సాధన సమయ నిర్వహణ గురువుల మార్గదర్శనం మంచి లక్ష్యాలు పెట్టుకోవడం విజయానికి అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ గురుస్వామిరెడ్డి మాట్లాడుతూ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని, ధైర్యాన్ని నింపిందన్నారు. కార్యక్రమంలో వార్డెన్ రవిచంద్ర రెడ్డి, ఉపాధ్యాయులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు అధికంగా చేసిన వారికి అవార్డులు, ప్రత్యేక సన్మానం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 9)

ధాన్యం కొనుగోలులు అధికంగా చేసిన వారికి అవార్డులు, ప్రత్యేక సన్మానం చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ధాన్యం కొనుగోలుపై పౌర సరఫరాలశాఖ, పౌరసరఫరాల సంస్థ అధికారులతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ డిసెంబర్ నెలలో అధికంగా జరగనుందని కలెక్టర్ చెప్పారు. ధాన్యం పంట కోతకు రాకముందే అధికారులు ఆ గ్రామాలను సందర్శించాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ఆర్.ఎస్.కెలలో విక్రయించుకునేలా చైతన్య పరచాలి, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలపై ముందస్తుగా అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏ రైతు సేవ కేంద్రాలలో అధికంగా ధాన్యం కొనుగోలు చేస్తారో సదరు గ్రామ వ్యవసాయ సహాయకునికి, పౌరసరఫరాల ఉపతాహసిల్దార్, మండల తహసిల్దార్ కు అవార్డు ఇవ్వడంతోపాటు ప్రత్యేకంగా సన్మానం చేస్తామని కలెక్టర్ ప్రకటించారు. భారత గణతంత్ర దినోత్సవం రోజున వారికి అరుదైన సన్మానం లభిస్తుందన్నారు. ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. 9వ తేదీ మంగళవారం నాటికి 4,329 మంది రైతులు తమ ధాన్యాన్ని ఆర్ఎస్ కె లలో విక్రయించారన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు రూ.56 కోట్ల విలువచేసే 23,520 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 10.63 లక్షల గోనె సంచులను రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉంచామన్నారు. రైతులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ అధికారి జమీర్ బాషా, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో లోకేష్‌ని కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి కుమారుడు సందీప్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 9)



రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రస్తుతం అమెరికాలోని డల్లాస్ లో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడే ఉంటున్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చిన్నకుమారుడు సందీప్ లోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. హాయ్ సర్, హార్టీ వెల్‌కం అంటూ లోకేష్ బాబును కలిసి స్వాగతం పలికారు. ఎలా ఉన్నావు, ఏం చదువుతున్నావు అని వివరాలు తెలుసుకున్న లోకేష్. యువత రాజకీయాల్లోకి రావాలని, మీ నాన్న లాగే ప్రజలకు సేవ చేయాలని సందీప్‌తో సరదాగా మాట్లాడారు. చక్కగా చదువుకుని, మంచి భవిష్యత్తు పొందాలని సందీప్‌కు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు.

# భారత వాయుసేనలో అగ్నివీర్ వాయు ఉద్యోగం సాధించిన నేతాజీ ఇన్స్టిట్యూట్ విద్యార్థి

## అగ్నివీర్ ఉద్యోగ ఫలితాలలో కలుజువ్వాలపాడు విద్యార్థి అద్భుత ప్రతిభ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 9)

భారత వాయుసేన మంగళవారం విడుదల చేసిన అగ్నివీర్ వాయు ఉద్యోగాల తుది ఫలితాలలో మార్కాపురం పట్టణంలోని నేతాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ నందు శిక్షణ పొందిన విద్యార్థి పుచ్చకాయల వెంకట శివ నాగరాజు ఎంపికయ్యారు. ప్రకాశం జిల్లా, తర్లుపాడు మండలం, కలుజువ్వాలపాడు గ్రామానికి చెందిన నాగరాజు (రోల్ నంబర్: 2608989118) అసాధారణ ప్రతిభ కనబరిచి ఈ ఉద్యోగానికి ఎంపిక కావడం విశేషం.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో,10వ స్థానం,ఆల్ ఇండియా స్థాయిలో: 247వ స్థానం, సంస్థ గౌరవ సలహాదారులు కాశిరెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు.ఉద్యోగం సాధించిన నాగరాజుకు అభినందనలు తెలిపేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ అధ్యాపక బృందం సభ్యులు తారకబ్రహ్మం, శేషు, గౌతమ్, ఫణికుమార్, ఫణింద్ర రెడ్డి, వీరభద్రారెడ్డి, రమణారెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు. వారంతా నాగరాజు కృషిని మెచ్చుకున్నారు.వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న నాగరాజు తల్లిదండ్రులు నాగులు, తిరుపతమ్మ తమ కుమారుడు ఉద్యోగం సాధించినందుకు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. నాగరాజు ఈ ఉద్యోగం సాధించడం పట్ల కలుజువ్వాలపాడు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# దేశంలో క్రిప్టో కరన్సీ పై పన్ను విధించడం పై పార్లమెంటులో మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 9)

దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్రిప్టో కరన్సీలు లేక డిజిటల్ కరన్సీల ఫ్లాట్ ఫారంల వినియోగదారుల ద్వారా గత మూడు సంవత్సరాలలో పన్ను వసూలు, పన్ను సక్రమంగా చెల్లించే, నమోదు కాని క్రిప్టో కరన్సీ మార్పిడి కేంద్రాలు, నమోదుకాని వాటిపై చర్యలు, పన్ను నమూనాల కై విదేశాలలో అధ్యయనాలు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయక మంత్రి పంకజ్ చౌదరీ సమాధానమిచ్చారు. క్రిప్టో కరెన్సీలు లేక డిజిటల్ కరన్సీలు ఫ్లాట్ ఫారంల వినియోగదారుల ద్వారా దేశం మొత్తంలో 2022-23లో రూ.221.27 కోట్లు, 2023-24లో రూ.362.70 కోట్లు, 2024-25లో రూ.511.83 కోట్లు వసూలు చేయబడగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరుసగా రూ 0.04 కోట్లు, రూ.0.07 కోట్లు, రూ.0.12 కోట్లు వసూలు చేయడం జరిగిందని తలిపారు. దేశంలో మనీ లాండరింగ్ నిరోధక చట్టం క్రింద అక్రమ ధనాన్ని చట్టబద్దం చేయకుండా నివారించడం, ఉగ్రవాదానికి ఆర్థిక సహాయం అందకుండా నిరోధించుటకు ఆర్థిక నిఘా విభాగం వారు వాస్తవిక ఆస్తి సేవా దృక్పధాన్ని రిజిస్టర్ చేసిందని తెలిపారు. ఆర్థిక చట్టం 2022లో ప్రవేశపెట్టబడిన ఆదాయపు పన్ను సెక్షన్ 1945 ప్రకారం ఒక శాతం పన్ను అన్ని ఆన్ లైన్ చెల్లింపులు, మార్పిడుల పై వసూలు చేయబడునని తెలిపారు. సక్రమంగా పన్ను చెల్లించని, నిభందనలను పాటించని, నమోదుకాని క్రిప్టో కరన్సీ మార్పిడి కేంద్రాలను గుర్తించడం జరిగిందని, నిబంధనలు పాటించని కేసుల క్రింద రూ.39.8 కోట్లు, వెల్లడించని ఆదాయం కేసుల క్రింద రూ.125.79 కోట్లు గుర్తించడం జరిగిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

# పేదలకు అందని ద్రాక్షల ప్రభుత్వ వైద్యం

### చంద్రబాబు మాట సద్దన్న మూట
### వందల కోట్లు చేసే భూమి ప్రైవేట్ వ్యక్తులకు దారా దత్తం
### సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్
### ముఖ్యఅతిథిగా హాజరైన బ్రహ్మానందరెడ్డి, రమణారెడ్డి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 9)

పేదలకు అందాల్సిన వైద్యం ప్రైవేటు వ్యక్తుల చేతిలో పెట్టి పేద ప్రజల జీవితాలతో ఆటలాడుతున్నాడని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఎర్రగొండపాలెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని రావణ కష్టంలో చర్చి ప్రజల జీవితాలతో మాటలాడుతున్నాడని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఏ గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే ఒక బిల్డింగు నిర్మాణం చేయలేదన్నారు. ప్రజలకు అవసరమైన మెడికల్ కాలేజ్ చేయకుండా ప్రైవేట్ వ్యక్తులకు పారదర్శన్ చేశాడని దీంతో ప్రజలు వైద్యం కోసం వివిధ దేశాలకు వెళ్లే పరిస్థితి వస్తుందన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల



కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు . మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నేత్రత్వంలో రాష్ట్ర గవర్నర్కు అందజేయడం కూడా జరుగుతుందన్నారు. రాష్ట్రంలోనే ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో 80 వేలకు పైచిలుకు సంతకాలు సేకరణ చేశామన్నారు. దీంతోపాటుగా మార్కాపురం జిల్లా ప్రకటించిన అది ప్రజలకు ఉపయోగకరంగా లేదని ఆయన అన్నారు. ప్రధానంగా దర్శిని తీసుకువెళ్లి ఒంగోలు జిల్లాలో కలపడం వల్ల జిల్లాకు ఆదాయవరణంలో రాకుండా కంపెనీలు రాకుండా చేయడమే లక్ష్యంగా ఓటమి ప్రభుత్వం చేస్తుంది అన్నారు. ఓటమిన్ ప్రభుత్వం స్వార్థం కోసం జిల్లాను నామమాత్రంగా ప్రకటించింది అన్నారు. ప్రధానంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబం ఎన్నుకోబడిన సర్పంచులను తీవ్రస్థాయిలో ఇబ్బందులు పెడుతున్నారని దీంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు ఇచ్చే నిధులను సర్పంచ్లను మార్చుకోకుండా ఇబ్బందులు పెడుతున్న వైనం గా కూటమి నాయకులు చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.

నియోజకవర్గంలో ఐదు మండలాల పోలీసులను ఇన్చార్జి గుప్పెట్లో పెట్టుకొని సర్పంచులు ఎవరైతే మాట వినకుండా ఉంటారో వారి నీ పోలీసుల ద్వారా ఫోన్లు చేపించి బెదిరిస్తున్నారన్నారు. పోలీసులు కూడా టిడిపి నాయకులు కార్యకర్తలు లాగా పనిచేస్తున్నారని వారు కూడా ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఎప్పుడూ ఎప్పుడు ఒకే లాగా ఉండదని ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి ప్రజల పట్ల నిలబడి వారికి న్యాయం జరిగే విధంగా పోలీసులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పరిశీలకుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి, నియోజకవర్గ పరిశీలికుడు రమణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మూర్తిరెడ్డి, అధికార ప్రతినిధి ఏలూరు వెంకట్ నారాయణరెడ్డి, ఐదు మండలాల కన్వీనర్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, వివిధ విభాగాల అధ్యక్షులు. పాల్గొన్నారు.

# మాతృ మరణాలను అరికట్టాలి

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 9)

జన్మనిస్తూ ఏ తల్లీ మరణించరాదని, గర్భవతి సమయంలో అందించ వలసిన అన్ని రకాల వైద్య సేవలు, చికిత్సలు, పరీక్షలు వైద్యాధికారులు సకాలంలో అందించి మాతృ మరణాలను అరికట్టాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ రాజాబాబు అధ్యక్షతన మాతృ మరణాల పై ఎండిఆర్ (మెటర్నల్ డెత్ రెవ్యూ) కమిటీ సమావేశం నిర్వహించి జిల్లాలో ఈ సంవత్సరం గత ఆరు నెలల కాలంలో జరిగిన మాతృ మరణాల పై సమీక్షించారు. ఆరు నెలల కాలంలో ముగ్గురు గర్భవతులు మృతి చెందినట్లు అధికారులు వివరించగా, ఆ ముగ్గురు గర్భవతుల మృతికి గల కారణాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ వైద్యాధికారుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆయా ఆసుపత్రుల్లో ఉన్న వసతులు, వైద్యుల గురించి ప్రశ్నించారు. మాతృ మరణాలను నివారించడానికి, స్త్రీ గర్భం దాల్చిన దగ్గరనుంచి, ప్రసవం అయ్యే వరకూ అన్ని విధాలా జాగ్రత్తలు తీసుకొనేలా చూడాలని, ప్రతీనెలా క్రమం తప్పకుండా పరీక్షలను నిర్వహించి, అవసరమైన మందులు, పోషక పదార్థాలు, తగిన సలహాలు సూచలను అందించాలని జిల్లా కలెక్టర్, వైద్యాదికారులను ఆదేశించారు. మరణం తరువాత చేసేది ఏమీ ఉండదని, సాధ్యమైనంత వరకు చిత్తశుద్ధితో కృషి చేసి, ఆధునిక వైద్య సదుపాయాలు, తమ అనుభవం, వైద్య పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రాణాలను కాపాడాలని అన్నారు. తమ వల్ల కాదనిపిస్తే, వెంటనే నిర్ణయం తీసుకొని వీలైనంత త్వరగా పై ఆసుపత్రులకు పంపించాలని సూచించారు. ఈ సమావేశంలో



డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర రావు, డిఐఓ డాక్టర్ కమలశ్రీ, రిమ్స్ గైనకాలజీ హెడ్ డాక్టర్ సంధ్యా రాణి, మత్తు మందు విభాగము హెడ్ డాక్టర్ జయసుందరం, జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవల కోఆర్డినేటర్ డాక్టర్ హేమంత్, పలువురు వైద్యాధికారులు, ప్రయివేటు ఆసుపత్రుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యోగ అవకాశాలు ఉన్న వాటి పై ప్రోత్సహించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 9)

విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ఏ రంగాలపై ఆసక్తిగా ఉన్నారో, అందులో ఉద్యోగ అవకాశాలు ఉన్న వాటిపై ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. విద్య అనుబంధ రంగాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమావేశం నిర్వహించారు. నేటి పౌరులుగా ఎదగాల్సిన విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ చెప్పారు. విద్యారంగంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. కనీసం రెండేసి కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లోని ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలన్నారు. ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం సమర్థంగా నిర్వహించాలన్నారు. భావి భారత పౌరులుగా ఎదిగే విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పే పాఠశాలలు ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ నేపథ్యంలో పాఠశాలలపై పర్యవేక్షణ మరింత పెరగాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు, జూనియర్ కళాశాలలపై పర్యవేక్షణ పెరగాలన్నారు. ప్రతి డిగ్రీ కళాశాలలో ఎన్ సి సి తప్పనిసరిగా ఉండాలన్నారు. కళాశాలలో తరచుగా జాబ్ మేళా నిర్వహించాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్ బాపట్లలో భాగంగా విద్యా రంగంలో కెపిఐసి పక్కాగా సాధించాలన్నారు. అధికారులలో నిర్లక్ష్యానికి తావు లేకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డీఈవో పురుషోత్తం, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని రాజదిబోరా, బిసి సంక్షేమ శాఖ అధికారిని శివలీల, ఎస్టీ సంక్షేమశాఖ అధికారి జి అబ్బులు, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలించిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 9)

ఒంగోలు నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు మంగళవారం నగరపాలక సంస్థ అధికారులతో కలిసి పరిశీలించారు. నగరంలోని కర్నూల్ రోడ్డు ఫ్లైఓవర్ కింద ఏర్పాటుచేసిన విగ్రహాలకు రంగులు వేయటం అలాగే గోడలకు రంగులు వేయటం పార్కు నిర్మాణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు అనంతరం కర్నూల్ రోడ్డు నుండి అద్దంకి బస్టాండ్ వరకు రెండువైపులా పెద్ద డ్రైనేజీ ఏర్పాటు చేసి రోడ్లపై నీటి నిలువ లేకుండా ఉండే విధంగా చర్యలు తీసుకున్నందుకు టెండర్లను పిలవాలని నగరపాలక సంస్థ అధికారులు ఆదేశించారు అలాగే మంగమూరుడంక ఎస్ ఎస్ ట్యాంక్ వన్ ప్రాంతంలో ఫుడ్ కోర్ట్ నిర్మాణ పనులు పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల వెంట నగరపార్టీ అధ్యక్షుడు బండారు మదన్, నగరపాలక సంస్థ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, ఐశయ్య, వేమూరి మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.







# ఎపియన్‌జిఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా, బ్రాంచ్ ఎన్నికలు ఏకగ్రీవం

## అధ్యక్ష, కార్యదర్శులుగా వరుసగా నాలగవ సారి కె శరత్ బాబు, అర్‌సిహెచ్ కృష్ణారెడ్డి లు ఎన్నిక

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 9)

ఎపి యన్‌జిఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా ఎన్నికల నామినషన్ల ప్రక్రియ మంగళవారం ఒంగోలు యన్‌జిఓ సంఘ భవనంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన నామినేషన్ల ప్రక్రియ అనంతరం ఒక్కొక్క పోస్టుకు ఒక్కో అభ్యర్థి నామినేషన్ దాఖలు పరచగా ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ ఎన్నికలలో ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షులు కె శరత్ బాబు, సూపరింటెండెంట్, ఒంగోలు, సహాధ్యక్షులు ఎం వెంకటేశ్వరరావు, పర్యవేక్షకులు, వ్యవసాయ శాఖ, ఒంగోలు, ఉపాధ్యక్షులు బి ఏడుకొండలు, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్, జిల్లా ఆడిట్ కార్యాలయం, స్టేట్ ఆడిట్, ఒంగోలు, తోట శ్రీనివాసు, సీనియర్ అసిస్టెంట్, ఎన్ఎస్‌సీ సబ్ డివిజన్, ఒంగోలు, పి రామాంజనేయులు, ఎంపీహెచ్ఎస్ జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం, ఒంగోలు, బి విజయ్ కుమార్, స్టాఫ్ నర్స్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఒంగోలు, ఆర్ దీపక్ కుమార్, సీనియర్ అసిస్టెంట్, సంయుక్త సంచాలకుడు (వెటర్నరీ) కార్యాలయం, ఒంగోలు ఉపాధ్యక్షురాలు (మహిళ) కె కోటేశ్వరమ్మ, సూపరింటెండెంట్, ఆయుష్ డిపార్ట్మెంట్, ఒంగోలు. కార్యదర్శి ఆర్‌సిహెచ్ కృష్ణారెడ్డి, సీనియర్ అసిస్టెంట్, క్యూసి డివిజన్, జలవనరుల శాఖ, ఒంగోలు. కార్యనిర్వాహక కార్యదర్శి బి కృష్ణ కిశోర్, సీనియర్ అసిస్టెంట్, కన్‌స్ట్రక్షన్ సర్కిల్, ఒంగోలు. సంయుక్త కార్యదర్శులు ఎం శ్రీనివాసరావు (వాసు), జూనియర్ అసిస్టెంట్, జిల్లా పంచాయతీ అధికారి వారి కార్యాలయం, ఒంగోలు, డి వెంకటేశ్వర్లు, డి మధుసూదనరెడ్డి, సూపరింటెండెంట్, జిల్లా సాంఘిక సంక్షేమ వారి కార్యాలయం, ఒంగోలు, కె రాజేష్ బాబు, సూపరింటెండెంట్, ప్రభుత్వ నర్సింగ్ పాఠశాల, ఒంగోలు, వి హరి బాబు, వార్డ్ వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్యదర్శి, శ్రీనగర్ కాలనీ సచివాలయం, ఒంగోలు. సంయుక్త కార్యదర్శి బి పద్మ కుమారి, సూపరింటెండెంట్, జిల్లా విద్యాధికారి వారి కార్యాలయం, ఒంగోలు, కోశాధికారి కె శివ కుమార్, జీఐఎస్ సహాయకుడు గ్రేడ్-2 సర్వే డిపార్ట్మెంట్, ఒంగోలు. వీరంతా ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ఎన్నికల అధికారి, ఎపియన్‌జిఓ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి వెంకటేశ్వర్లు ప్రకటించారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి రామ్ ప్రసాద్, సహాయ ఎన్నికల అధికారిగా నెల్లూరు జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ వ్యవహరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎపియన్‌జిఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ విద్యా సాగర్ నూతనంగా ఎన్నికయిన ప్రకాశం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి రమణ, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ యన్‌జిఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, పశ్చిమ గోదావరి జిల్లా యన్‌జిఓ సంఘ అధ్యక్షులు చోడగిరి శ్రీనివాసరావు, రాష్ట్ర యన్‌జిఓ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కె జగదీశ్వరరావు, మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ పి మాధవి, ఒంగోలు పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి మంజేష్, కార్యదర్శి షేక్ మగ్దుమ్ షరీఫ్, మహిళా విభాగం చైర్మెన్ కె కోటేశ్వరమ్మ, కన్వీనర్ సిహెచ్ శిరీష, వివిధ డిపార్ట్మెంట్స్ అధ్యక్ష, కార్యదర్శులు, అన్ని తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.










# వైసీపీ ఆధ్వర్యంలో ఘనంగా వైయస్ భారతి పుట్టినరోజు వేడుకలు





(షణ్ముఖ వెలుగు, , డిసెంబర్ 9)

మాజీ సీఎం, గౌరవ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్‌రెడ్డి సతీమణి వైయస్ భారతి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కనిగిరి స్థానిక పార్టీ కార్యాలయం వద్ద వైసీపీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కటింగ్ చేసి వైయస్ భారతికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఓపిక, సహనానికి నిలువెత్తు రూపం భారతమ్మ అని కొనియాడారు. జనం కోసం ప్రయాణం మొదలుపెట్టిన వైయస్ జగన్ మోహన్‌రెడ్డి కష్టాల్లో తోడుగా నిలపడ్డారని, ఇచ్చిన మాటకోసం ఎందాకైనా ప్రయాణించే ధైర్యాన్ని ఆయనకు వెన్నంటే ఉండి ఆమె ఇచ్చారన్నారు. బుధవారం ఉదయం 9:30 గంటలకు పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం కలదని, తదనంతరం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ అధ్యక్షులు పిలుపుమేరకు నియోజకవర్గంలో చేపట్టిన ప్రజా ఉద్యమం కోటి సంతకాల వినతిపత్రాలు జిల్లా పార్టీ కార్యాలయంలో సమర్పించు ర్యాలీలో పార్టీ శ్రేణులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్, మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, చింతగుంట్ల సాల్మన్ రాజు, గోపవరపు బొర్రారెడ్డి, రాచపూడి మాణిక్యరావు, పులి శాంతి, తమ్మనేని సుజాత, అయిమల్ల నాగమణి, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, పులి శ్రీనువాసులరెడ్డి, గూడూరి అబ్రహం లింకన్, దేవకి సత్యవతి, మూలే గోపాల్‌రెడ్డి, డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, ముల్లంగి శ్రీహరిరెడ్డి, బచ్చు వెంగళరావు గుప్తా, రాచర్ల నరేష్, మద్ది తిరుపతయ్య, సిగ కృష్ణారావు, గోబ్బిళ్ళ శ్రీనివాస్ యాదవ్, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, షేక్ షకీల, మద్దిశెట్టి భారతి, వేముల రేష్మ, రాచూటి సుమిత, కటుకూరి పీరయ్య, దరిశి ఫణి కుమార్, బలసాని యెహోషువ, పాపా బత్తిన నాగేశ్వరరావు, షేక్ షేక్ నాగూర్ వలి, ఇండ్ల భాను, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా రోడ్ సేఫ్టీ వారియర్స్ టీం ఏర్పాటు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 9)

ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పి పి సాయి ఈశ్వర యశ్వంత్, కనిగిరి సీఐ యు శ్రీనివాసులు, కనిగిరి ఎస్ఐ టి శ్రీరాం ఆధ్వర్యంలో మంగళవారం ప్రతి స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు, ట్రాఫిక్ నియమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పోలీసులు, ప్రజలకు అనుసంధానంగా కొత్తగా రోడ్ సేఫ్టీ వారియర్స్ అనే టీం ఏర్పాటు చేసినట్లు, ఈ టీములో కనిగిరి పోలీసులు, నేషనల్ హైవే సిబ్బంది, వివిధ రకాలుగా సమాజ సేవ చేస్తున్న సోషల్ వర్కర్లు, మొదలగు వారి ద్వారా సులువుగా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఈ టీంని ఏర్పాటు చేసినట్లు డిఎస్పీ తెలిపారు. కనిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల నేషనల్ హైవే, టౌన్‌లో ఇక పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, రాబోయే కాలంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తీసుకునే చర్యలలో ఇది ఒక కార్యక్రమమని డీఎస్పీ తెలిపారు.

# యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పలు రోడ్ల నిర్మాణానికి 10.64 కోట్ల నిధులు మంజూరు



## రాష్ట్రంలో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో ఉన్న గ్రామీణ రోడ్లకు మహర్దశ

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపిన ఇంఛార్జి ఎరిక్షన్ బాబు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, డిసెంబర్ 9)

యర్రగొండపాలెం నియోజకవర్గానికి పంచాయతీరాజ్ శాఖ నుంచి కీలకమైన రోడ్ల నిర్మాణ పనులకు ప్రభుత్వం నుంచి రూ 10.64 కోట్ల నిధులు మంజూరైనట్లు ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు నియోజకవర్గ ప్రజల తరఫున ఇంఛార్జి ఎరిక్షన్ కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో మరమ్మతులకు నోచుకోని పంచాయతీరాజ్ రోడ్లను పునర్నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగానే యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధికి పలు రోడ్లకు ప్రభుత్వం10.64 కోట్ల నిధులు మంజూరు చయడం జరిగిందన్నారు.

మంజూరైన రోడ్లు, నిధులు వివరాలు :

గుంటూరు-కర్నూలు హైవే నుంచి సంగం తాండాకు రూ.4.35 కోట్లు. బి చెర్లోపల్లి నుంచి చట్లమిట్ట గ్రామానికి రూ.3.70 కోట్లు. రేగుమానుపల్లి నుంచి పోతంపల్లె గ్రామానికి రూ.2.59 కోట్లతో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం పాలనా అనుమతులు ఇచ్చింది. మొత్తంగా రూ.10.64 కోట్లతో కొత్తరోడ్ల నిర్మాణమని తెలిపారు.

# అనాథ పిల్లలకు మెరుగైన వైద్యం

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 9)

ఎన్టీఆర్ హెల్త్ కార్డుల ద్వారా అనాథ పిల్లలకు మెరుగైన వైద్యం ఉచితంగా అందుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మహిళ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడిచే శిశు గృహంలోని అనాథ శిశువులకు ఎన్టీఆర్ హెల్త్ కార్డులను కలెక్టర్ మంగళవారం అందజేశారు. నూతనంగా ప్రభుత్వం జారీ చేసిన ఎన్టీఆర్ హెల్త్ కార్డులను కలెక్టర్ విడుదల చేశారు. అనంతరం శిశు గృహంలోని ముగ్గురు అనాథ శిష్యులకు కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, ఐసిపిఎస్ డి సి పి యు పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.





# కరెంట్ షాక్ తగిలి గ్రానైట్ ఎడ్జ్ కటింగ్ కార్మికుడు మృతి





(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 9)

చీమకుర్తి గురుకుల పాఠశాల సమీపంలో ఉన్న గ్రానైట్ ఎడ్జ్ కటింగ్ యూనిట్ వద్ద పనిచేస్తున్న బీహార్ కు చెందిన చందన్ అనే యువకుడు కరెంటు షాక్ తగిలి మృతి చెందాడు. తడిచేతులతో మిషన్ ఆపరేటింగ్ చేస్తున్న తరుణంలో కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. పక్కన పనిచేస్తున్న సహచర కార్మికుల పిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని చేరుకున్న చీమకుర్తి సీఐ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వచ్చే మూడేళ్లలో ప్రతి గ్రామానికి తారు రోడ్ల నిర్మాణం

**పల్లె ఆర్థిక ప్రగతిలో కీలకంగా రహదారుల అనుసంధానం**
**2024 నాటికి రూ.55లక్షల తలసరి ఆదాయమే లక్ష్యం**
**వైకాపా ప్రభుత్వంలో విధ్వంసం తప్ప అభివృద్ధి శూన్యం**
**హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలనలో**
**చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**








**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 9)**
రాష్ట్రంలో వచ్చే అయిదేళ్లలో ప్రతి పల్లెకు తారు రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ అంజనేయులు అన్నారు. అలానే ప్రతి ఊరిలో సీసీ రోడ్లు, డ్రైయినేజీల నిర్మాణం పూర్తి చేస్తామని, విజన్ 2047లో భాగంగా రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం రూ.55లక్షలకు, జీఎస్డీపీ వృద్ధిని 17.11శాతానికి పెంచడంలో అది ఎంతో కీలకమన్నారు. వినుకొండ నియోజకవర్గంలో అందుగుల కొత్తపాలెం వద్ద రూ.15.83 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. పనుల పురోగతిని, నిర్మాణ నాణ్యతను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గ్రామాల ఆర్థిక స్థితిగతులు పెంచాలంటే రోడ్లు, బ్రిడ్జిలు చాలా అవసరం అన్నారు. అవి వస్తే పండిన పంటలు మార్కెట్కు తీసుకుని వెళ్లి, గిట్టుబాటు ధరలు తెచ్చుకునేందుకు అవకాశం లభిస్తుందని, ప్రయాణ దూరాలు కూడా తగ్గుతాయన్నారు. అందుగుల కొత్తపాలెం, పాత నాగిరెడ్డిపల్లె మధ్య ఉన్న బ్రిడ్జితో పాటు పువ్వాడ వద్ద నిర్మిస్తున్న మరో బ్రిడ్జితో ప్రకాశం, పల్నాడు జిల్లా అనుసంధానం పెరుగుతుందన్నారు. అరాచకం, దోపిడీ తప్ప అభివృద్ధి పట్టని గత ప్రభుత్వంలో అడుగుకో గుంత, గజానికో గొయ్యి ఉండేదని, కూటమి ప్రభుత్వంలో ఆ దుస్థితి మార్చుతున్నామన్నారు. ఇప్పటికే 20వేల కి.మీ. గుంతలు పూడ్చి రోడ్లు బాగు చేశామని, గ్రామాలకు కొత్తరోడ్లు కూడా వేస్తున్నామన్నారు. పల్లెపండుగ పేరుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రూ.4,500కోట్ల తో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపా రు. అదికాక రూ. 2,123కోట్లతో 12999గ్రామాలను కలపడానికి 4,700 కిమీ పొడవైన రోడ్లు అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కేంద్రప్రభుత్వం ఇచ్చిన సాస్కీ పథకం ద్వారా తొలిసారి నిధులు తీసుకుని వస్తున్నట్లు వెల్లడించారు. జగన్ చేసిన రూ.10లక్షల కోట్ల అప్పుల్లోనూ చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సిక్స్ చేశారని, ఇలాంటి ప్రభుత్వం మరో 20-25 ఏళ్లు ఉంటే ఆంధ్రప్రదేశ్ కూడా గుజరాత్ తరహాలో అభివృద్ధిలో దూసుకు వెళ్తుందన్నారు. జగన్ రద్దు చేసిన 93 కేంద్ర పథకాలు పునరుద్ధరించి ప్రజలకు ఆ ఫలాలు అందిస్తున్నట్లు చెప్పా రు. 18నెలల కూటమి పాలనలో 8న్నర లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండింగ్ జరిగి 7లక్షల 62వేల మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. మొత్తం 13న్నర లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు జరిగాయని, ఈ అభివృద్ధి యజ్ఞంలో కక్షపూరిత రాజకీయాలకు తావు లేదన్నారు. పెట్టుబడులు, ఉద్యోగాలు, ఉపాధి కల్పనే లక్ష్యంగా దేశవిదేశాల్లో బ్రాండ్ ఏపీని చంద్రబాబు బ్రహ్మాండంగా ప్రమోట్ చేస్తున్నారని ప్రజలు కూడా ఇదే అభివృద్ధిని, సుస్థిర పాలనను కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వంకాయలపాటి పేరయ్య, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 13న అన్ని న్యాయస్థానాలలో జాతీయ లోక్ అదాలత్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 9)**
జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల ప్రకారం ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అన్ని న్యాయస్థానాలలో జాతీయ లోక్ అదాలత్ ఈ నెల 13న నిర్వహించబడుతుందని ఇంచార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ టి రాజ్యలక్ష్మి అన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ పడదగిన అన్ని క్రిమినల్ కేసులు అన్ని రకాల సివిల్ కేసులు, వివాహ సంబంధ వ్యాజ్యాలు, చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద వ్యాజ్యాలు మరియు అన్ని రకాల బ్యాంకు కేసులు పరిష్కరించబడతాయని తెలిపారు. అదే విధంగా ప్రీ లిటిగేషన్ స్థాయిలో కూడా కేసులు పరిష్కరించుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎక్సైజ్ కేసులు ట్రాఫిక్ కేసులు కూడా ఈ జాతీయ లోక్ అదాలత్ నందు పరిష్కరింపబడతాయని ఈ అవకాశాన్ని కక్షిదారులు ఇరువురు ఉపయోగించుకొని సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు వ్యాజ్యాల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా 29 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని దీని ద్వారా తక్కువ సమయంలోనే కేసులు పరిష్కరించుకోవచ్చని అన్నారు.

## మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణ పై అవగాహన






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 9)**
స్థానిక ముంగమూరు రోడ్లోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాల వాలంటీర్లు జాతీయ సేవా పథకంలో భాగంగా 5వ రోజు కొత్తపట్నం మండలం సంకువారిగుంట మరియు టంగుటూరు మండలం సూరారెడ్డిపాలెంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, యూనిట్ 2 వాలంటీర్లు మాదక ద్రవ్యాల దుర్వినియోగం – అక్రమ రవాణ అనే అంశం పై అవగాహన కార్యక్రమం జరిగినట్లు కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపల్ వై. సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణ నిరోధించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ చైతన్యవంతులుగా ఉండాలని, యువత లో పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం భవిష్యత్ ను ప్రమాదం లోనికి నెట్టుతుందని , యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని,మన సమాజాన్ని మాదక ద్రవ్యాల ముప్పు నుండి కాపాడుకోవడంలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆ యా గ్రామాలలో శ్రమదానం చేసి వాలంటీర్లు తన సత్తా చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు టి రాజేంద్రబాబు, పి నీలిమ, టి రవితేజ, బి శ్యామల వైస్ ప్రిన్సిపల్ టి రాజశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు నవీన్, రాజకుమార్, అధ్యాపకేతర సిబ్బంది, సంకువారిగుంట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి హెచ్ నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు, డి విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పడండి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 9)**
మొండి బకాయి దారులు తక్షణమే పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. పట్టణంలో టాప్ 100 మొండి బకాయిదారుల జాబితా బహిరంగ ప్రదేశాల్లో, కూడళ్ళలో త్వరలో ప్రదర్శన చేయడం జరుగుతుందని బకాయిదారులకు హెచ్చరించడం జరిగింది. యజమానులు అందుబాటులో లేకపోతే అద్దెదారులకు నోటీసులు అందజేస్తామన్నారు. 'పన్నులు చెల్లించడం వల్ల పట్టణంలో రోడ్లు, శానిటేషన్, వీధి దీపాలు వంటి సేవలు మెరుగుపరిచేందుకు తోడ్పడతాయన్నారు. ఏళ్ళ తరబడి బకాయిలు ఉన్న పన్ను ఎగవేతదారులు తక్షణమే పన్నులు చెల్లించచేయక పోతే వ్యాపార సముదాయాలు సీజ్ చేస్తామన్నారు. తొలుత డిస్ట్రెస్ వారెంట్లు, అనంతరం జప్తు ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. పన్నుల వసూళ్లకు సిబ్బందితో 23 టీమ్‌లు ఏర్పాటు చేయడం జరిగింది. సిబ్బంది అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

## పంచాయతీలలో ఆదాయ వనరులను అధికారులు పెంచుకోవాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**





**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 9)**
పంచాయతీలలో ఆదాయ వనరులను అధికారులు పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. పంచాయతీల అభివృద్ధి కొరకు ఆదాయ వనరులు పెంచడానికి ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. ప్రస్తుతం ఇంటి పన్నులు, నీటి పనులు బకాయిలు లేకుండా వసూలు చేయాలన్నారు. పంచాయతీలలో వాణిజ్య అవసరాలు, ఇతర అవసరాలకు అద్దెకు ఇచ్చిన భవనాల అద్దెలను సక్రమంగా వసూలు చేయాలన్నారు. ప్రస్తుతం బయట మార్కెట్లో డిమాండుకు తగినట్లుగా దుకాణాల అద్దెలు పెంచాలన్నారు. జిల్లాలో పంచాయతీ భవనాలు, అద్దెల వివరాలపై సమగ్ర నివేదిక పంపాలని సూచించారు. తద్వారా వచ్చే నిధులతో ఆయా పంచాయతీలలోని గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆదర్శ గ్రామయోజన పక్కాగా అమలు చేయాలన్నారు. ఆదర్శ గ్రామ యోజన కింద ఆయా గ్రామాలకు మంజూరైన రూ.80 లక్షలు నిధులను జాగ్రత్తగా వినియోగించాలని, అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. గ్రామాలలో సరఫరా చేసే మంచినీటి ట్యాంకులను క్లోరినేషన్ విధిగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి కాలుష్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొల్లూరులో సక్రమంగా జరగకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. గ్రామాల పారిశుద్ధ్యంపై డిప్యూటీ ఎంపీడీవోలు బాధ్యత వహించాలన్నారు. స్వామిత్వ సర్వే సమర్ధంగా నిర్వహించాలన్నారు. చిన్నగంజాం మండలంలో సరిగా జరగకపోవడం ఏమిటని ప్రశ్నించారు. లోపాలను సవరించుకుంటూ సర్వే నిక్కచ్చిగా ఉండాలన్నారు. సామాజిక మరుగుదొడ్లు జిల్లాలో 406 నిర్మించాలని లక్ష్యం కాగా, ప్రస్తుతం 97 మాత్రమే నిర్మించడం ఏమిటని ప్రశ్నించారు. జాప్యంపై ఆరా తీశారు. అదనంగా జిల్లాకు 341 సామాజిక మరుగుదొడ్లు మంజూరు అయ్యాయని, వాటిని సత్వరమే నిర్మించాలన్నారు. అధికారులు బాధ్యతతో పనిచేయాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు వేగంగా నిర్మించాలని సూచించారు. ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా విధిగా సామాజిక మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. ఈ సమావేశంలో డిపిఓ ప్రభాకర్ రావు, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏడి అల్తాఫ్, డ్వామా పిడి విజయలక్ష్మి, అన్ని మండలాల ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ

**నియోజకవర్గంలో భారీగా జరిగిన ప్రజా ఉద్యమం**
**నియోజకవర్గంలో సంతకాలు సేకరణో పాల్గొన్న**
**ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు**
**రేపు 10 గంటలకు జిల్లా అధ్యక్షులుకి వినతి పత్రాలు అందజేత**
**మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్**



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 9)**
మెడికల్ కాలేజీల ప్రైవేటికర్ణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల లో భాగంగా నియోజకవర్గంలో జరిగిన ప్రజా ఉద్యమంలో కందుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా సంతకాలను భారీగా సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యం ప్రజల హక్కు అని మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపులో భాగంగా కందుకూరు పట్టణముతో పాటు లింగసముద్రం, వలేటివారిపాలెం, గుడ్లూరు,ఉలవపాడు, కందుకూరు మండలాల్లో పార్టీ శ్రేణులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి గ్రామములో గడపగడపకు వెళ్లి సంతకాలను సేకరించడం జరిగినది. నియోజకవర్గంలో జరిగిన సంతకాలను రేపు ఉదయం 10 గంటలకు స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మీడియా ప్రతినిధుల సమక్షంలో ప్రదర్శించి వినతి పత్రాలను భద్రపరిచి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి గారికి నెల్లూరులో అందించడం జరుగుతుంది. నియోజకవర్గంలో సంతకాలు సేకరించిన కార్యక్రమానికి సహకరించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, వైయస్సార్ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధి నాయకుడు,పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపును అందుకుని కష్టించి పనిచేసిన పార్టీ శ్రేణులు అందరికీ నా తరపున అభినందనలు తెలియజేస్తున్నాను. అలాగే రేపు ఉదయం పది గంటలకు కందుకూరు నియోజకవర్గంలో సేకరించిన వినతి పత్రాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనం ద్వారా జిల్లా అధ్యక్షులకు అందించేందుకు జండా ఊపి పంపించడం జరుగుతుంది . ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులైన జడ్పీటీసీలు, ఎంపీపీలు,ఎంపీటీసీలు,సర్పంచులు, వార్డు మెంబర్లతోపాటుగా పార్టీలో వివిధ స్థాయి పదవులను అలంకరించిన రాష్ట్ర జిల్లా మండల పట్టణ గ్రామ పార్టీనాయకులు, కార్యకర్తలు,అభిమానులందరూ పాల్గొనాలను ఆయన విజ్ఞప్తి చేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# దళిత యువతిని చెట్టుకు కట్టేసి కొట్టిన కాల్ మనీ కేసు విచారించిన డీఎస్పీ

## నిదితులను తక్షణమే అరెస్టు చెయ్యాలని దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 9)

పది రూపాయల వడ్డీ ఒక నెల కట్టలేదని దళిత యువతిని స్తంభానికి కట్టివేసి కొట్టిన అమానుష ఘటనపై బాధితులను, సాక్షులను ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు మంగళవారం విచారించారు. ఒంగోలు నెహ్రూ కాలనీలో నివసించే దార్ల మాధురి అను ఎస్సీ వితంతు మహిళ తన ఇద్దరు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నది. ఇండ్లలో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న మాధురి ఐదు నెలల క్రితం అదే కాలనీలోని బీసీ కులస్తురాలైన సురేఖ వద్ద 20 వేల రూపాయలు అప్పు తీసుకుంది. వడ్డీ నూటికి 10 రూపాయలు. నవంబర్ నెల వడ్డీ కట్టలేదని సురేఖ, ఆమె అక్క శాంతిలు మాధురి ఇంటికి వచ్చి, ఆమెను కులం పేరుతో తిట్టి అవమానించి, ఆమె చెవి కమ్మలు బలవంతంగా తీసుకున్నారు. జుట్టు పట్టుకుని బయటకు ఈడ్చుకుంటూ తీసుకొచ్చి, స్థంభానికి కట్టేసి బహిరంగంగా కొట్టి అవమానించారు. అడ్డుపడిన వారిని కూడా తిట్టి, అవమానించారు. బెదిరించారు. ప్రామిసరీ నోటు మీద సంతకం తీసుకొని వెళ్ళిపోయారని బాధితురాలు మాధురి డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావుకు తెలిపింది. ఇరుగుపొరుగు వారిని, సంఘటన చూసిన సాక్షులను డీఎస్పీ విచారించారు. అనంతరం నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ, జిల్లా కేంద్రమైన ఒంగోలులోనే దళితులకు రక్షణ లేదు అనేందుకు దార్ల మాధురిపై జరిగిన దాడే నిదర్శనమన్నారు. స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళు అవుతున్నా, అగ్రకుల భూస్వామ్య పోకడలు ఇంకా దళితులను అవమానిస్తూనే ఉన్నాయన్నారు. జిల్లా హెడ్ క్వార్టర్ లో కూడా దళిత మహిళను స్తంభానికి కట్టేసి కొట్టడంపై నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద మధ్య తరగతి ప్రజల అవసరాలను బలహీనతలను సొమ్ము చేసుకునేందుకు అధిక మొత్తల వడ్డీకి డబ్బులు ఇచ్చి ప్రజలను



బాధిస్తున్నారన్నారు. విజయవాడలో జరిగిన అనేక దారుణ ఘటనల నేపథ్యంలో. కాల్ మనీ దౌర్జన్యాలపై పోలీసు దృష్టి సారించి, కట్టడి చేసిందన్నారు. మళ్ళీ ఇన్నాళ్లకు కాల్ మనీ కాల నాగు సామాన్యులపై బుసలు కొడుతుందన్నారు. కాల్ మనీ దౌర్జన్యాలను అరికట్టేందుకు ప్రభుత్వం అలాగే ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు టోల్ ఫ్రీ నెంబర్ ఇవ్వాలన్నారు. ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చెయ్యాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. దార్ల మాధురి పై దాడి చేసిన మహిళలను వెంటనే అరెస్టు చేయాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసి కొట్టిన ఘటనలో ప్రభుత్వం ఇచ్చిన నష్టపరిహారాన్ని, ఒంగోలులో జరిగిన ఘటనలో బాధితురాలు దార్ల మాధురికి ఇవ్వాలని నాగేంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి ఉన్నారు.

# వైద్యం అందాలి.. ప్రాణం నిలబడాలి

### ఇదీ ఐఎన్ఆర్ ఆలోచన, ఆశయం

### క్యాన్సర్‌తో పోరాడుతున్న వ్యక్తికి, ఎల్‌వోసీ ద్వారా గొప్ప సాయం చేసిన ఇంటూరి నాగేశ్వరరావు ట్రీట్‌మెంట్ కు రూ.10 లక్షలు మంజూరు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 9)

కందుకూరు మండలం కోవూరు గ్రామానికి చెందిన చుంచు రాంబాబుకు దురదృష్టవశాత్తు 2 నెలల క్రితం బోన్ క్యాన్సర్ రావడంతో, ట్రీట్మెంట్ కోసం దాదాపు 6 లక్షలకు పైగా ఖర్చు పెట్టుకున్నాడు. అసలే పేదరైతు, భార్య ముగ్గురు పిల్లలతో కూడిన సంసారం. ఇన్నాళ్లు కూడబెట్టుకున్నదంతా ఖర్చుయిపోవటంతో ఏం చేయాలో తోచలేదు. హాస్పటల్ కు వెళ్లాలంటే చేతిలో డబ్బులు లేవు. ఈ పరిస్థితుల్లో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును కలిసి తన బాధ చెప్పుకున్నాడు. పెద్ద మనసుతో వెంటనే స్పందించిన నాగేశ్వరరావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి, ఎల్‌వోసీ ద్వారా రూ.10 లక్షలు మంజూరు చేయించారు. ఆ సాయంతో చుంచు రాంబాబు ప్రస్తుతం హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ తీసుకుంటున్నాడు. తన ప్రాణాలు కాపాడటమే కాదు, కుటుంబానికి పెద్దదిక్కుగా నిలిచారని రాంబాబు కన్నీళ్ళతో చెబుతున్న మాటలు అక్షర సత్యాలు.

# మార్కాపురం జిల్లా ఏర్పాటుతో అభివృద్ధి పరుగులు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 8)

మార్కాపురం జిల్లా ఏర్పాటుతో అభివృద్ధి పరుగులు పెడుతుందని టిడిపి నేతలు తెలిపారు. మంగళవారం మండలంలోని సూదనగుంట గ్రామంలో మార్కాపురం జిల్లాను ప్రకటించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లాను ప్రకటించి కూటమి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుందన్నారు. రాబోయే రోజుల్లో జిల్లా అభివృద్ధికి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి విశేష కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, శివాలయం కమిటీ ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, తానికొండ వెంకట్రావు, ముని శ్రీనివాసులు, సామి రాజా, తదితరులు పాల్గొన్నారు.



## వంద రోజుల ప్రణాళిక 10వ తరగతి విద్యార్థులకు వరం





(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 9)

వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక 10వ తరగతి విద్యార్థులకు వరమని ఎంఈవో అబ్దుల్ సత్తార్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి విద్యార్థుల 100 డేస్ యాక్షన్ ప్లాన్ కార్యక్రమాన్ని ఎంఈవో అబ్దుల్ సత్తార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ వివిధ స్థాయిల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించేందుకు, వ్యక్తిగత శ్రద్ధను చూపేందుకు ఈ కార్యక్రమం ఉపాధ్యాయులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. సిలబస్ పూర్తి, పునఃచరణ, రోజువారీ స్లిప్ పరీక్షలు, ఫలితాల విశ్లేషణతో విద్యార్థులలో సమాన సామర్థ్యాలను పెంపొందించవచ్చని తెలిపారు. రైజింగ్ స్టార్స్,షైనింగ్ స్టార్స్ అవసరాలను తీర్చి, సూచనలు అందించేందుకు వంద రోజుల ప్రణాళికా సమయం అత్యుత్తమ కార్యాచరణ అని, విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్య రామారావు, ఖయ్యూం, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరేడు రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 9)

మండలంలోని కరేడు రైతు సేవ కేంద్రం పరిధిలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వరినాట్లు జరుగుతున్న పంట పొలాలను మండల వ్యవసాయాధికారి డి విజయకుమార్ మంగళవారం పరిశీలించారు. పంట నాటిన తొలి నాళ్ళలో జింక్ లోపం కనిపిస్తుంది కనుక చిలేటేడ్ జింక్ ఎకరాకు అర కేజీ చొప్పున పై పాటుగా పిచికారీ చేయాలని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విఏఏ, విహెచ్ఎలు కిషోర్, మాసూద్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పర్మినెంట్ లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ

### సర్వీసెస్ ఆఫ్ ప్రకాశం మెంబర్‌గా సామంతపూడి సుబ్బారావు నియామకం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 9)

ఒంగోలు నివాసి సామంతపూడి సుబ్బారావు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మేనేజర్ (రిటైర్డ్) గా పని చేసి అందరి ప్రశంసలు పొంది మంచి పేరు తెచ్చుకున్నారు. నవంబర్ 11వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ ఆఫ్ ప్రకాశం మెంబర్‌గా జీవోని విడుదల చేసింది. ఈ సందర్భంగా సామంతపూడి సుబ్బారావుకి స్నేహితులు, బంధువులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.